ఉపాధ్యాయ కరదీపిక

అభ్యసనా ఫలితాలు - బోధనాభ్యసన వ్యూహాలు

గణితం

6 నుండి 10 తరగతులు

(ఉన్నత స్థాయి)

2018-19

SCERT TELANGANA

సమగ్రశిక్షా
తెలంగాణ, హైదరాబాద్.

రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణా సంస్థ,
తెలంగాణ, హైదరాబాద్.

SCERT TELANGANA

ఈ మాడ్యూల్ రూపకల్పనలో పాల్గొన్నవారు

1. **శ్రీ కె. రాజేందర్ రెడ్డి,** SA గణితం, UPS చిమిర్యాల, నారాయణపూర్ మండలం, యాదాద్రి జిల్లా.
2. **శ్రీ కె. శ్రీధరచార్యులు,** SA గణితం, ZPHS నార్సింగి, నార్సింగి మండలం, మెదక్ జి.
3. **శ్రీ కె. రామయ్య,** SA గణితం, ZPHS తాటికొండ, స్టేషన్ ఘణపురం మండలం, జనగామ జిల్లా.
4. **శ్రీ బి. రమేశ్,** SA గణితం, ZPHS వెంకటాపురం (క), ఐనవోలు మండలం, వరంగల్ (అర్బన్) జిల్లా.
5. **శ్రీ యస్. ధర్మేందర్‌సింగ్,** SA గణితం, ZPHS మన్నూర్, ఆదిలాబాద్ జిల్లా.
6. **శ్రీ పి.డి.ఎల్. గణపతి శర్మ,** SA గణితం, GHS మడ్‌ఫోర్ట్, తిరుమలగిరి మండలం, హైదరాబాద్ జిల్లా.
7. **శ్రీ పి. సురేశ్,** SA గణితం, GHS విజయనగర్ కాలని, ఆసిఫ్‌నగర్ మండలం, హైదరాబాద్ జిల్లా.
8. **శ్రీ టి. లక్ష్మణ్,** SA గణితం, ZPHS (Boys) షాబాద్, షాబాద్ మండలం, రంగారెడ్డి జిల్లా.
9. **శ్రీ యం. గోవింద్,** SA గణితం, ZPHS ఆలూర్, చేవెళ్ళ మండలం, రంగారెడ్డి జిల్లా.
10. **శ్రీ ఇ. హన్మంతరావు,** SA గణితం, ZPHS ఆందాపూర్, నిజామాబాద్ జిల్లా.
11. **శ్రీ ఆర్.ఎల్.ఎన్. మూర్తి,** SA గణితం, ZPHS తూప్రాన్‌పేట, చౌటుప్పల్ మండలం, యాదాద్రి జిల్లా.
12. **శ్రీ కె.ఎన్. కృష్ణకుమార్,** ప్రిన్సిపల్, TSMS మర్పల్లి, వికారాబాద్ జిల్లా.
13. **శ్రీ శివరామకృష్ణ,** PGT గణితం, TSMS లక్కారం, యాదాద్రి జిల్లా.
14. **శ్రీ అనంతరెడ్డి,** Rtd. HM, మేడ్చల్ జిల్లా.
15. **శ్రీ రంగాచారి,** Rtd. lecturer, వరంగల్ జిల్లా.
16. **శ్రీ రాంబాబు,** Rtd. lecturer, CTE వరంగల్ జిల్లా.
17. **శ్రీమతి శారద,** SCERT, హైదరాబాద్.
18. **శ్రీ రామాంజనేయులు,** (లెక్చరర్ డైట్), SCERT హైదరాబాద్.
19. **శ్రీమతి డా॥ ఎ. వెంకటలక్ష్మి,** Asst. Prof. Dept. of Mathematics, O.U., హైదరాబాద్.

ఎడిటింగ్ & సమన్వయం

డా. ఎస్.సురేష్ బాబు

విశ్రాంతాచార్యులు

ఎస్.సి.ఇ.ఆర్.టి., తెలంగాణ, హైద్రాబాదు.

సలహాదారు

శ్రీమతి బి.శేషుకుమారి

సంచాలకులు

రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణా సంస్థ, తెలంగాణ, హైద్రాబాదు.

ప్రధాన సలహాదారు

డా.టి. విజయకుమార్ ఐ.ఎ.ఎస్,

సంచాలకులు

పాఠశాల విద్యాశాఖ, తెలంగాణ, హైద్రాబాదు.

కవర్ పేజి డిజైనింగ్

శ్రీ కె.సుధాకరచారి SGT, MPPS మైలారం, రాయపర్తి మండలం, వరంగల్ జిల్లా.

SCERT TELANGANA

ముందుమాట

రాష్ట్ర విద్యా ప్రణాళిక-2011 సూచనల మేరకు స్థానిక పరిస్థితులను, అవసరాలను దృష్టిలో ఉంచుకొని నూతన పాఠ్యపుస్తకాలను తయారుచేసుకున్నాం. అవి బోధనలో నూతన విప్లవానికి నాంది పలికాయి. ఉపాధ్యాయ కేంద్రీకృతంగా సాగిన బోధన విద్యార్థి కేంద్రీకృతంగా మారింది. ఉపాధ్యాయుని బోధన - విద్యార్థి అభ్యసనంగా పరిణమించింది.

ఈ మధ్యకాలంలో NCERT 3, 5, 8, 10 తరగతుల విద్యార్థులకు NAS పరీక్ష నిర్వహించారు. వాటిలో ప్రధానంగా వివిధ అంశాల ఆధారంగా అభ్యసన ఫలితాలు, నైపుణ్యాలు... మొదలైన అంశాలను పరీక్షించారు. వాటి ఫలితాలు మనందరికీ తెలిసినవే. మరింత ఉత్తమమైన ఫలితాలు సాధించడానికి లోతైన అవగాహన, శిక్షణ అవసరమున్నది. అందుకోసం ఈ వేదిక ఉపయోగపడుతుంది. అంతేగాక తరగతుల వారీగా సాధించాల్సిన అభ్యసన ఫలితాల (Learning Outcomes) ను NCERT ప్రతి రాష్ట్రానికి చేరవేసింది. వాటి మీద ముఖ్యంగా ఈ శిక్షణా కార్యక్రమంలో దృష్టిసారించాల్సి ఉంది.

ఈ మార్పులకు అనుగుణంగా ఉపాధ్యాయులు సంసిద్ధులు కావలసిఉన్నది. తమ వ్యూహాలను మార్చుకోవలసి ఉన్నది. అందుకవసరమైన విషయసేకరణకు, భావనలు, గణితాంశాల విస్తృత అవగాహనా, నైపుణ్యసాధనకు ఒక వేదిక కావలసి ఉన్నది. దానికోసం ఏర్పాటు చేయబడిందే ఈ శిక్షణా కార్యక్రమం.

ఐదు రోజుల శిక్షణాకార్యక్రమంలో రోజువారీగా కాలాంశం వారీగా నిర్వహించే అంశాల విషయ వివరణ, వ్యూహము ఈ శిక్షణా మార్గదర్శిలో పొందుపరచడం జరిగింది. ఇవి అనంతరస్థాయిలో శిక్షణనివ్వడంలో తోడ్పడడమే కాకుండా, తరగతి గదిలో అమలుపరచడానికి కూడా ఉపయుక్తంగా ఉంటుందని ఆశిస్తున్నాం.

సంచాలకులు

రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణా సంస్థ
తెలంగాణ, హైదరాబాదు.

SCERT TELANGANA

విషయ సూచిక

SCERT TELANGANA

గణితం

SCERT TELANGANA

1. శిక్షణా కార్యక్రమం - పరిచయం - లక్ష్యాలు

- గణిత పాఠ్యపుస్తకంలో ఇవ్వబడిన సమస్యలను విద్యార్థులు సాధిస్తే వారు గణితాన్ని నేర్చుకున్నట్లే.
- పరీక్షలలో విద్యార్థులు అత్యధిక మార్కులు సాధిస్తే గణితంలో రాణించినట్లే.
- ఇందుకోసం పాఠ్యపుస్తకంలో ఇవ్వబడిన సమస్యలను విద్యార్థులచే సాధింపజేస్తే సరిపోతోంది. కాబట్టి, పాఠ్యపుస్తకంపై మాత్రమే ఉపాధ్యాయులు దృష్టిపెడితే చాలు.

పై వాక్యాలను బలంగా నమ్మిన మనం, గణిత బోధనను విద్యార్థులకు గణిత సమస్యలను సాధించే ప్రక్రియగా మార్చి. విద్యార్థులకు గణిత జ్ఞానాన్ని, వైయుక్తిక బోధనాభ్యసన అనుభవాలను కల్పించటంలో విఫలమౌతున్నాము. యాంత్రిక బోధనా పద్ధతుల వలన గణితం పట్ల ఆసక్తి చూపని విద్యార్థులను, గణితం అంటే భయంతో ఉన్న వారిని సరైన పద్ధతిలో గణిత అభ్యసనలో పాల్గొనజేయలేక ఆదిశ నుండి వారిని మరల్చేబదులు, కేవలం పరీక్షలలో ఉత్తీర్ణులు కావటానికి మాత్రమే సంసిద్ధులను చేస్తున్నాము. దీంతో ఆ విద్యార్థులు శాశ్వతంగా గణితాభ్యసనానికి దూరం కావటానికి కారణమౌతున్నాము. వాస్తవంగా ఈ పిల్లలు గణితంలో వారు నేర్చుకోడానికి కావల్సిన కనీస భావనలు లేక నిర్దేశించిన భావనలను అవగాహన పొందలేక వెనకబడడం జరుగుతుంది. వాటిని అర్థం చేయించడంలో మనం కృతకృత్యులం కాలేకపోవడం మన తరగతి గదుల్లో నిత్యం జరుగుతున్న ప్రక్రియ. సమయం చాలడం లేదు, చెప్పాల్సిన విషయాలు చాలా ఉన్నాయి. సరైన సమయంలో సిలబస్ పూర్తి చేయాలి అనే కోణంలో అందరు పిల్లలకి ఒకే విధంగా బోధించడం, బోధనలో అభ్యసన ఫలితాలు దృష్టిలో పెట్టుకోకపోవడం, పిల్లలు ఏ అభ్యసన ఫలితాల్లో వెనుకబడ్డారు. అందుకుతగ్గ కారణాలు విశ్లేషించుకోకపోవడం మన బోధనలో నిత్యం మనం చూస్తున్నదే. చివరికి 6 నుండి 9 తరగతుల ఫలితాలు పక్కన బెట్టి 10వ తరగతి ఫలితాలు సంతృప్తిగా ఉంటే మనం ఆశించిన లక్ష్యాలకు చేరినట్టే అని భావించడం జరుగుతుంది. 10వ తరగతి ఫలితాలు సంతృప్తికరంగా ఉన్నప్పటికి NAS ఫలితాల్లో ఆశించిన ప్రగతి పిల్లల్లో కనబడలేదు. వీటికి కారణాలు అన్వేశించి మన బోధనాభ్యసన ప్రక్రియలు సమగ్రంగా నిర్వహించాల్సిన అవసరం ఉంది.

వాస్తవంగా మన తరగతి గదుల్లో జరుగుతున్న బోధన SCF-2011లో పేర్కొనబడ్డ మౌలిక సూత్రాలను అమలు పరచడంలో ఏ మేరకు సఫలీకృతం అవుతున్నామో కూడా మనం ఆలోచించాల్సిన అవసరం ఉంది. ఈ సందర్భంలో SCF-2011చే నిర్దేశించబడిన మౌలిక సూత్రాలు మరొకసారి అవలోకనం చేసుకుందాం.

SCF-2011 మౌలిక సూత్రాలు

1) పిల్లలు తమకున్న సహజమైన శక్తి సామర్థ్యాల ఆధారంగా నేర్చుకునేలా ప్రధానంగా దృష్టి పెట్టడం.
2) పిల్లల భాష మరియు సమాజంలోని వివిధ రకాలైన జ్ఞాన వ్యవస్థలను గౌరవించడం.
3) జ్ఞానాన్ని బడి బయటి జీవితంతో అనుసంధానం చేయడం.

SCERT TELANGANA

4) బట్టీ విధానాలకు స్వస్తి పలకడం.

5) నేర్చుకోవడాన్ని పాఠ్యపుస్తకాలకు పరిమితం చేయకుండా, పిల్లల సమగ్ర అభివృద్ధి కోసం తగిన అవకాశం కల్పించడం.

6) నిరంతర సమగ్ర మూల్యాంకనం అమలు చేయడం ద్వారా పరీక్షలను సరళీకరించడం.

7) పాఠ్యప్రణాళికలోని విభిన్న అంశాలను సమ్మిళితం చేస్తూ, అర్థవంతంగా నేర్చుకోడానికి వీలుగా, నిర్మాణాత్మక విధానాల ఆధారంగా బోధనాభ్యసన ప్రక్రియలు నిర్వహించడం.

8) పిల్లల సంస్కృతి, అనుభవాలు, స్థానిక అంశాలకు తరగతి గదిలో ప్రాధాన్యత కల్పించడం.

ఈ మౌలిక సూత్రాలను మనంలోతుగా అవగాహన చేసుకోవాలి. అప్పుడే మన బోధన ఎలా ఉండాలి, అభ్యసన ప్రక్రియలు ఎలా కల్పించాలి? పాఠ్యపుస్తకాలు ఎలా వినియోగించాలి? ఈ సూత్రాలకనుగుణంగా, విద్యార్థులు తమ శక్తి సామర్థ్యాల మేర నేర్చుకునేందుకు తగిన బోధనా వ్యూహాలను కలిగి ఉన్నామా? గణితాన్ని ఇతర విషయాలతోనూ, బడిబయటి జీవితంతోనూ అనుసంధానిస్తున్నామా? అర్థవంతమైన జ్ఞాన నిర్మాణానికి బోధనాభ్యసన ప్రక్రియలను నిర్వహిస్తున్నామా? అభ్యసన ఫలితాలు సాధించబడుతున్నాయా? ఏ పిల్లలు వెనకపడుతున్నారు? వారికి ఎలాంటి సహాయం అవసరం? వంటి ప్రశ్నలు తలెత్తుతాయి. ఈ ప్రశ్నలకు సానుకూల దృక్పథంతో సమాధానాలు ఆలోచించాలి, గుర్తించాలి. ఈ ఆలోచన విధానాలతో బోధనకు సిద్ధమై, లోపాలను సవరించుకొని వినూత్నమైన, ఉన్నతమైన వ్యూహాలను రూపొందించుకొని, అమలుపర్చడం ద్వారా నిజమైన గణితాభ్యసనానికి దోహదపడాలి. పిల్లలందరు నిర్దేశించిన అభ్యసన ఫలితాలు సాధించాలనే ఉద్దేశ్యంతో మనం రూపొందించుకొనే వినూత్నమైన బోధనా వ్యూహాలు, వాటిని విజయవంతంగా అమలు చేయడంతోనే మెరుగైన గణిత అభ్యసనం సాధ్యమవుతుంది. ఇందుకు మనము ఒక ప్రత్యేక శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పరుచుకున్నాము. ఈ శిక్షనా కార్యక్రమం ద్వారా కింది లక్ష్యాలు సాదిద్దాం!

కార్యక్రమ లక్ష్యాలు

- 6 నుండి 10 తరగతులలో నిర్దిష్ట తరగతికి సంబంధించిన అభ్యసన ఫలితాలపై అవగాహన పొందుట.
- మన రాష్ట్రంలో నిర్వహించిన నేషనల్ అచీవ్‌మెంటు సర్వే (8, 10 తరగతుల గణిత) ఫలితాల స్థితిపై సమగ్ర విశ్లేషణ.
- గణితంలో విద్యార్థులు ఏ ఏ అభ్యసన ఫలితాల సాధనలో వెనుకబడి ఉన్నారో గుర్తించగల్గుట. వాటికి గల కారణాలను తెలుసుకొనుట.
- ఒక తరగతికి నిర్దేశించబడిన అభ్యసన ఫలితాల సాధనకు తరగతి గదిలో అనుసరించవలసిన బోధనా వ్యూహాలపై అవగాహన.
- వివిధ రంగాలకు చెందిన గణితాంశాల భావనలపై విస్తృత అవగాహన పొందుట.

*****

SCERT TELANGANA

2. అభ్యసన ఫలితాలు - అవగాహన

"అనిశ్చిత విషయాలను బహిర్గత పరచి నిశ్చితవిషయంగా అందించేదే గణితం. మానవుడి పరిశోధన ఫలితాలన్నీ గణితాధారాలే అదే విధంగా ప్రతి నిముషం మానవజీవితంతో ముడిపడి క్రమబద్ధమయిన తార్కిక, విచక్షణలతో మేధస్సును అభివృద్ధి పరుస్తూ మూర్తం నుండి అమూర్తం వైపుకు తీసుకు వెళ్లుచూ అమూర్తత్వాన్ని మూర్తభావనగా మార్చగలిగేది గణితం". అందుకే ఇంతటి ముఖ్యమైన విషయాన్ని పాఠశాల స్థాయిలో పిల్లలందరూ అభ్యసిస్తారు. ఈ గణిత అభ్యసనం ద్వారా పిల్లల్లో ఏమి సాధించబడాలో ఈ అధ్యాయంలో చర్చిద్దాం!

ఆలోచించండి

- పిల్లలలో గణితపరంగా నేర్చుకోవలసిన అంశాలు, అభివృద్ధి పరచవలసిన సామర్థ్యాలు ఏవి?
- విద్యాప్రమాణాలు అంటే ఏమిటి?
- గణిత అభ్యసనలో విద్యాప్రమాణాలు తగ్గిపోతున్నాయి అనే భావన తరచుగా చర్చలలో వినిపిస్తుంది, ఎందుకు?
- అభ్యసన ఫలితాలు ఎందుకు?
- విద్యాప్రమాణాలు, అభ్యసన ఫలితాల ఆవశ్యకత ఏమి?
- విద్యా ప్రమాణాలు, అభ్యసన ఫలితాలు ఒకటేనా? ఎందుకు?

విద్య నేర్చుకొనే ప్రక్రియలో పిల్లలు తరగతి గదిలోనే కాకుండ వారికి నిజజీవితంలో ఎదురయ్యే ప్రతి సందర్భంలో నేర్చుకుంటూ ఉంటారు. వారు నేర్చుకొనే క్రమంలో వారి సహజ నైపుణ్యాలు (Innate abilties) వారికి దోహదపడతాయి. ప్రతి పిల్లవాడికి వ్యక్తిగతంగా సహజ సామర్థ్యాలు ఉంటాయి. కాని విద్యా ఆ సహజ సామర్థ్యాలను నైపుణ్యాలుగా పరివర్తన చేయాల్సి ఉంటుంది. ఈ విధంగా ప్రతి పిల్లవాడిలో ఉన్న సహజ నైపుణ్యాలను మెరుగు పరచవలసిన అవసరం ఉన్నది.

పిల్లలు ప్రతి సందర్భములలో అనగా తరగతి గది లేదా నిజజీవిత సందర్భంలో ఎదురుకొనే ప్రత్యక్ష అనుభవాలను తరగతి గదిలో ఉపయోగించే విధంగా ప్రోత్సహించి, వాటి ద్వారా క్రొత్త విషయాలు ఆవిష్కరించే విధంగా తరగతి గదిని సిద్దపరచాలి. గణితపరంగా మాట్లాడాలంటే దాని స్వభావం దృష్ట్యా పిల్లల్లో సమస్యాసాధన, తార్కికంగా ఆలోచించడం, కారణాలు చెప్పడం, పలు విషయాలతో అనుసంధానం చేయడం, ప్రాతినిధ్యపరచడం, దృశ్యీకరించడం, వ్యక్తీకరించడం వంటి నైపుణ్యాలను విద్యార్థుల్లో అభివృద్ధి పరచవలసిన అవసరం ఉన్నది. ఈ నైపుణ్యాల లక్ష్యంగా తరగతి గదిలో పిల్లల్లో అభ్యసనాభివృద్ధిపరచుటకు మనకు మార్గనిర్దేశనం చేయుటకు కొన్ని ప్రవచనలు అవసరం. ఈ విధంగా గణితవిద్యాలక్ష్యాలను మార్గనిర్దేశనం వాఖ్యాలనే విద్యాప్రమాణాలు లేదా అభ్యసన ఫలితాలు అంటారు. తరగతి గదికి వెళ్లేముందు మనము విద్యాప్రమాణాలు/అభ్యసన ఫలితాలను నిర్ధారించి రాసుకోడానికి ముందు వీటిని మరింత క్షున్నంగా అర్థం చేసుకోవాల్సి ఉంది.

SCERT TELANGANA

ఒక ప్రత్యక్షమైన విషయం కాని, విషయంతో కాని నిర్దేశించబడిన సమయంలో పిల్లలకు ఏమి తెలిసి యుండాలి? వారు ఏమి చేయగల్గాలి? మరియు ఏ నైపుణ్యం ప్రదర్శించగల్గాలి? అని తెలిపే వివరణాత్మకమైన వాక్యాలనే విద్యాప్రమాణాలు / అభ్యసన ఫలితాలు అంటారు.

విద్యాప్రమాణాలు / అభ్యసన ఫలితాలు :

- ఇవి సవివరమైన వాఖ్యాలు. సమాజంలోని సాధారణ మనుషులు కూడా వీటిని అర్థం చేసుకొనే విధంగా ఉంటాయి.
- తరగతి గదిలో బోధనాభ్యసన ప్రక్రియకు మార్గనిర్దేశనం చేసే విధంగా మరియు పిల్లలు అభ్యసనం తరువాత ఏ నైపుణ్యం ప్రదర్శించాలో తెలుపుతాయి.
- ఇవి కొన్ని సార్లు ఒక అంశంపై కాని, మరి కొన్నిసార్లు ఎక్కువ అంశాలను కలిపిగాని అలాగే ఒకే నైపుణ్యంకాని, ఎక్కువ నైపుణ్యాలను కలిగిగాని నిర్వచించబడతాయి.

కావున పై విషయాలను బట్టి విద్యాప్రమాణాలు / అభ్యసన ఫలితాలు ఒకే అంశంలో కాని, కొన్ని విషయాలను కలిపిగాని, ఒకే నైపుణ్యంలోగాని, కొన్ని నైపుణ్యాలలోగాని సాధించడానికి మరియు పిల్లలు వాటిని ప్రదర్శించడానికి ఉపాధ్యాయుడు బాధ్యత తీసుకోవాల్సి ఉంటుంది.

ఏమి తెలిసి ఉండాలి?

పిల్లలు తమ తమ తరగతిలో నిర్దేశించిన అభ్యసన ఫలితాలు సాధించుటకు వాటి సాధనకు అవసరమైన కనీస సామర్థ్యాలు సాధించగల్గి ఉండాలి. అప్పుడే వారికి అభ్యసన సులువు అవుతుంది. గణితంలో ఏ భావననైన/అంశానైన అభ్యసించాలంటే ఆ భావన/అంశంనకు అవసరమైన పూర్వ భావనల పై అవగాహన అత్యావశ్యకం. పిల్లలు ఆయా తరగతులకు చెందిన పూర్వ భావనలపై పట్టులేనట్లయితే అభ్యసనలో పాల్గొనడం జరుగదు. దీనితో వారు అభ్యసనలో వెనుకబడిపోతారు. కావున ఉపాధ్యాయులుగా మనం ఎప్పటికప్పుడు చెప్పబోయే అంశాలపట్ల పిల్లలకు ఏమి తెలిసివుండాలో గుర్తించి అవి కల్గిఉన్నారో లేదో పరిశీలించాలి. ఒకవేళ ఆ సామర్థ్యాలు లేకపోతే వాటిని కల్పించిన తరువాత ముందుకెల్లాలి.

ఉదా:–

తరగతి	**అభ్యసనాంశం**	**కావలసిన పూర్వభావనలు**
8	బీజీయ సమాసాల కారణాంక విభజన	కారణాంకం, ఉమ్మడి కారణాంకం, గుణిజం, ఉమ్మడి గుణిజం, గ.సా.భా; ఘాతాంక న్యాయాలు, సమాస పరిమాణం మొదలగునవి.
10	ప్రాథమిక అంకగణిత సిద్ధాంతం	సంఖ్యల అవగాహన, ప్రధాన సంఖ్యలు, కారణాంకం, సంయుక్త సంఖ్యను ప్రధాన కారణాంకంల లబ్ధంగా రాయగల్గడం, మొదలగునవి.

ఏమి చేయగల్గాలి?

ప్రతి తరగతికి నిర్దేశించిన సిలబస్ ఉంది. ఈ సిలబస్ ప్రధానంగా గణితంలో వివిధ రంగాలకు చెంది ఉంది. అవి. సంఖ్యావ్యవస్థ, బీజగణితం, జ్యామితీ, సంఖ్యాకశాస్త్రం/దత్తాంశ అవగాహన, సంభావ్యత, క్షేత్రమితి, మొదలగునవి. ఈ రంగాలలోని సిలబస్ ఆధారంగా పిల్లలు ఆయా భావనలకు/అంశాలకు అభ్యసన ఫలితాలు సాధించగల్గాలి. పిల్లలు ఆయా తరగతుల్లో నిర్దేశించిన అభ్యసన ఫలితాల సాధనకు అవసరమైన భావనలపై అవగాహన ప్రదర్శించడం, సమస్యలు సాధించడం, గణిత పదజాలాలను వినియోగించడం, నిరూపణలు, సాధారణీకరణలు, నిజజీవిత సమస్యలు సాధించడం, గ్రాఫులను ప్రదర్శించడం నిర్మాణాలు చేయడం వంటివి చేయగల్గాలి.

ఏమి ప్రదర్శించగల్గాలి?

పాఠశాల విద్యలో ప్రతి విషయాంశం (గణితం)నకు దానికంటూ ఒక ప్రత్యేక స్వభావం కల్గిఉందన్న సంగతి మనకు తెల్సిందే. దీని స్వభావ దృష్ట్యా గణితంలో కూడా గణిత పరమైన నైపుణ్యాలు పిల్లలు ప్రదర్శించగల్గాలి. గణిత అభ్యసనం ద్వారా పిల్లల్లో సమస్యా సాధన, తార్కిక ఆలోచన, కారణాలు చెప్పడం, గణిత వ్యక్తీకరణ (పదజాలం, భావనలు, గుర్తులు, వాక్యాలు మొదలగునవి), అనుసంధానించడం, దృశ్యీకరణ, ప్రాతినిథ్యపరచడం, అంచనావేయడం, సూత్రీకరణ చేయడం, అప్రాక్సిమేషన్, మోడలింగ్, సృజనాత్మకత వంటి నైపుణ్యాలు పెంపొందించబడాలి. గణిత అభ్యసనలో పిల్లలు ఈ నైపుణ్యాలు ప్రదర్శించనట్లయితే ఆ అభ్యసనకు అర్థం లేదు.

నిర్దేశించబడిన సమయంలో పిల్లల్లో అభ్యసన ఫలితాలను పెంపొందించడానికి ఉపాధ్యాయులుగా మనం సమగ్రమైన వ్యూహాలను రూపొందించుకొని, వాటిని సరిగా ఉపయోగించి నాణ్యమైన విద్యను అందించాలి. ఇందుకోసం మన విద్యాశాఖ/కేంద్ర మానవ వనరుల అభివృద్ధిశాఖ సూచన మేరకు ఏమి చర్యలు చేపట్టిందో తెలుసుకుందాం.

పిల్లలు తరగతి గదిలో మరియు తరగతి గది బయట బోధనాభ్యసన ప్రక్రియలు మరియు వివిధ కృత్యాలలో వ్యక్తిగతంగా కాని, జట్లలో గాని ఇష్టంగా పాల్గొంటారు. పొందిన అనుభవాల ద్వారా జ్ఞాన నిర్మాణం జరిగి దానిని నిజజీవిత సందర్భాలలో వినియోగించగలగాలి. ఈ విధంగా అన్ని సామర్థ్యాలను, ఆశించిన అభ్యసన ఫలితాలను తప్పనిసరిగా పొందగలిగితే నాణ్యమైన విద్యను పొందినట్లుగా భావించవచ్చు.

ఇందుకోసం కేంద్ర మానవ వనరుల శాఖ ప్రతి రాష్ట్రానికి పాఠశాల విద్యలో 1 నుండి 10 తరగతులకు అన్ని విషయాలకు అభ్యసన ఫలితాలు రూపొందింపజేసింది. ఈ అభ్యసన ఫలితాలు మన రాష్ట్రంలో SCF-2011 సూచనలననుసరించి 2011లోనే అన్ని తరగతులకు, విషయాలకు సిలబస్, అభ్యసన ఫలితాలు, బోధనవ్యూహాలు రూపొందింపజేసి ఇందుకనుగుణంగా పాఠ్యపుస్తకాలు రూపొందించుకోవడమైంది. మన పాఠ్యపుస్తకాల్లోనే గణితంలో చివరి పేజీల్లో సిలబస్, అభ్యసన ఫలితాలు (విద్యా ప్రమాణాలు), ఎలా బోధించాలి? వేటిని బోధించాలి? ఏమి సాధించాలి? అనే అవగాహనకు పాఠ్యపుస్తకాల్లో ఉపాధ్యాయులకు, పిల్లలకు ప్రత్యేకంగా సూచనలు కూడా ఇవ్వడమైంది. వీటన్నిటిని అవగాహన చేసుకొని పాఠ్యపుస్తకాలు సమగ్రంగా వినియోగించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

SCERT TELANGANA

అంతేగాక కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ కూడా దేశంలోని అన్ని ప్రాంతాలు, రాష్ట్రాలలో పిల్లలందరు నాణ్యమైన విద్య ఏమేరకు పొందుతున్నారో తెలుసుకోడానికి అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో కూడా అభ్యసన ఫలితాల ఆధారంగా 'నేషనల్ అచీవ్‌మెంటు సర్వే' కూడా నిర్వహించింది. ఈ సర్వే నిర్వహణకు ముందు కేంద్రం అన్ని రాష్ట్రాలకు నిర్దేశించిన సిలబస్ ఆధారంగా అభ్యసన ఫలితాలు రూపొందించి అన్ని రాష్ట్రాల విద్యాశాఖలకు పంపి తమ సిలబస్, అభ్యసన ఫలితాలతో సరిచూడమని సూచించింది. అలాగే అభ్యసన ఫలితాలతో కూడిన పోస్టర్, బ్రోచర్, ఉపాధ్యాయుల కరదీపికలు రూపొందించి అన్ని పాఠశాలలకు, పిల్లలకు, తల్లిదండ్రులకు అందించి వాటిపట్ల అవగాహన కల్పించాలని సూచించింది. ఈ సూచనలు దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర విద్యా పరిశోదన శిక్షణా సంస్థ అభ్యసన ఫలితాలపై తరగతి వారీగా, విషయవారీగా, కేంద్రం సూచించిన అభ్యసన ఫలితాలతో సమీక్షించింది. అభ్యసన ఫలితాలతో కూడిన పోస్టర్లు, బ్రోచరు, కరదీపికలు రూపొందించి పాఠశాలలకు అందించడమైంది. వీటిపై ఉపాధ్యాయులకు అవగాహన కూడా కలిగించింది.

పోస్టరు :

గణితంలో అభ్యసన ఫలితాలతో కూడిన పోస్టర్లను 1 నుండి 8 తరగతులకు అన్ని మాధ్యమాల్లో (తెలుగు, ఆంగ్లం, ఉర్దూ, హిందీ, తమిళం, కన్నడం, మరాఠీ) రూపొందించి పాఠశాలలకు అందించడమైంది. ఈ పోస్టరులో ఆయా తరగతుల్లో (1 నుండి 8 తరగతులు) పిల్లలు సంవత్సరాంతానికి ఏమి సాధించాలో సిలబస్‌ను దృష్టిలో ఉంచుకొని క్లుప్తంగా అభ్యసన ఫలితాలను రూపొందించడమైంది. ఈ అభ్యసన ఫలితాలను పరిశీలించినట్లయితే పిల్లలకు ఆ తరగతి సిలబస్ పూర్తయ్యే వరకు సంవత్సరాంతానికి ఏం చేయగల్గుతారో వారికి తెలుస్తుంది. ఇందుకోసం పిల్లలు పాఠ్యాంశాల ఆధారంగా తామేమి చేయగల్గుతున్నామో తెలుసుకోడానికి వీలుగా వీటిని తరగతి గదిలో గోడలకు వేలాడదీయవల్సి ఉంటుంది. దీని ద్వారా పిల్లలు ఎప్పటికప్పుడు పాఠ్యాంశాలు పూర్తిగాకాగానే తాము ఏమి చేయగల్గుతున్నారో పోస్టర్లును చూసి సమీక్షించుకుంటారు.

ఉదా:-



SCERT TELANGANA

బ్రోచర్ :

అభ్యసన ఫలితాలతో కూడిన బ్రోచర్‌ను కూడా 1 నుండి 8 తరగతులకు ప్రతి పాఠశాలకు అందించడమైనది. ప్రధానంగా ఈ బ్రోచర్ పిల్లల తల్లిదండ్రులకు పాఠశాల ద్వారా అందజేయడం జరిగింది. ఈ బ్రోచర్‌లో ఆయా తరగతిలో అన్ని విషయాలలో పిల్లలు ఏమి చేయగల్గాలో కొంచెం విస్తృతంగా వివరణతో అభ్యసన ఫలితాలు ఇవ్వబడ్డాయి. ఈ బ్రోచర్ తల్లిదండ్రుల వద్ద ఉంటుంది కావున తమ పిల్లలు గణిత పాఠ్యాంశాల ఆధారంగా ఏమేమి చేయగల్గుతున్నారో ఎప్పటికప్పుడు తెలుసుకో వీలవుతుంది. ఎందులో, ఎక్కడ వెనుకబడ్డారో తెలుసుకొని ఉపాధ్యాయులతో చర్చించడానికి తద్వారా తమ పిల్లలకు కావాల్సిన సహకారం కోరడం సులువవుతుంది. తమ పిల్లలతో చర్చించడం సమస్యను గుర్తించడం, ఉపాధ్యాయుల దృష్టికి తీసుకెల్లడం తద్వారా పిల్లల అభివృద్ధికి తగుచర్యలు తీసుకోడానికి మార్గదర్శకంగా బ్రోచర్ వినియోగపడుతుంది. అంతేగాక పిల్లలు అవి సాధించకపోతే అడిగే అవకాశం ఉంది.

ఉదా:





గణితం

- సమతలాకార పట వైశాల్యాలను లెక్కిస్తారు
  - (I) ట్రెపీజియం, రాంబస్‌ల వైశాల్యాలను సూత్రాల సహాయంతో కనుగొనగలరు.
  - (ii) బహుభుజి, వివిధ చతర్భుజాలలోని ప్రదేశాన్ని త్రిభుజాలుగా విభజించి వైశాల్యాన్ని కనుగొనగలరు.
  - (iii) వృత్తం మరియు సెక్టారు వైశాల్యాల భావనలను ఉపయోగించి వాటిచే ఏర్పడు జ్యామితీయ పటాల వైశాల్యాలు కనుగొనగలరు.
- ఘనం, దీర్ఘఘనాల ఉపరితలవైశాల్యం, ఘనపరిమాణాలను లెక్కిస్తారు.
- పట్టికలలో ఇచ్చిన దత్తాంశంనకు సగటు, మధ్యగతం, బాహుళకంలను కనుగొనుగలరు. దత్తాంశాన్ని కమ్మీచిత్రాలలో పౌనఃపున్య
- వక్రాలలో మరియు "పై" చార్టులో ప్రాతినిధ్యపరచగలరు.

ఉపాధ్యాయ కరదీపికలు

గణిత విషయాంశంలో 1 నుండి 10 తరగతులకు అభ్యసన ఫలితాలతో కూడిన కరదీపిక రూపొందించి ప్రతి పాఠశాలకు అందించడమైంది. ఈ కరదీపికలో ఆయా తరగతులకు పాఠ్యాంశం/అధ్యాయం వారీగా/ఏరియావారీగా అభ్యసన ఫలితాలు, ఈ అభ్యసన ఫలితాల సాధనకు ఎంచుకోవాల్సిన బోధనా వ్యూహాలు కూడా ఇవ్వడమైనది. ఉపాధ్యాయులుగా మనము ఈ కరదీపికలో సూచించిన బోధనావ్యూహాలు పాటిస్తూ నిర్దేశించిన అభ్యసన ఫలితాలు సాధించాల్సి ఉంటుంది. కరదీపికలో సూచించిన బోదనా వ్యూహాలు పాఠ్యాంశాలలోని విషయం ఆధారంగా రూపొందించడమైంది.

ఉదా: –

SCERT TELANGANA

తరగతి వారీగా, యూనిట్‌వారీగా బోధన్యాభ్యసన ప్రక్రియలు - అభ్యసన ఫలితాలు

8వ తరగతి (Class-VIII) (Classwise, Unitwise Teaching Learning Process - Learning Outcomes)

క్ర. సం.	విషయవిభాగం, కీలకభావనలు	బోధనాభ్యసన ప్రక్రియ	అభ్యసన ఫలితాలు	బోధనాభ్యసన సామగ్రి
1.	సంఖ్యా వ్యవస్థ (i) **అకరణీయ సంఖ్యలు** ❑ అకరణీయ సంఖ్యల ధర్మాలు ❑ సంఖ్యారేఖపై అకరణీయ సంఖ్యలను సూచించుట ❑ రెండు అకరణీయ సంఖ్యల మధ్య అనంతమైన అకరణీయ సంఖ్యలను రాయుట. ❑ అకరణీయ సంఖ్యలను, దశాంశ సంఖ్యలుగా సూచించటం. అదే విధంగా దశాంశ సంఖ్యలను అకరణీయ సంఖ్యలుగా సూచించడం (హారాలు 10,10,100... కాకుండా) ❑ అకరణీయ సంఖ్యలపై వివిధ పరిక్రియల దృష్ట్యా ధర్మాలు ❑ అకరణీయ సంఖ్యలపై చతుర్విధ పరిక్రియలలో పద సమస్యలు.	• నిజజీవిత సందర్భములలోని వివిధ సన్నివేశాలను పూర్తి తరగతిలో చర్చింప చేస్తూ అకరణీయ సంఖ్యల ఆవశ్యకత మరియు వాటి భావనను పెంపొందించడం • అకరణీయ సంఖ్యల ధర్మాలను విద్యార్థులతో వ్యక్తిగతంగా / జట్లలో చర్చింప చేస్తూ, వాటిపై ధర్మాలపై అవగాహనా కల్పించడం మరియు ధర్మాలను సాధారీకరణింప చేయడం (సరిచూడడం ద్వారా) ఉదా: (i) a, b, c $\in$ Q అయితే $a + b \in Q$ (ii) $a + b = b + a$ (iii) $a + (b + c) = (a + b) + c$ (iv) $a + 0 = a = 0 + a$ (v) $a + (-a) = 0 = (-a) + (a)$ (vi) $a (b + c) = ab + ac$ • అకరణీయ సంఖ్యల ధర్మాలకు సంబంధించిన సమస్యల (పద సమస్యలు) విద్యార్థులచే చర్చింపచేస్తూ వ్యక్తి గతంగా సాధింపచేయుట. • తరగతి గదిలో వివిధ కృత్యములను నిర్వహించి, విద్యార్థులతో పూర్తి తరగతిలో చర్చింప చేస్తూ సంఖ్యా రేఖపై అకరణీయ సంఖ్యలను సూచింపచేయడం.	• విద్యార్థులు అకరణీయ సంఖ్యలకు (భిన్న రూపం) సంబంధించిన సమస్యలు సాధించగలుగుతారు. (PS) • అకరణీయ సంఖ్యాధర్మాలను చతుర్విధ ప్రక్రియలన్నింటిపై సరిచూసి ధర్మాలను చెప్ప గలరు మరియు సాంద్రత ధర్మాన్ని కూడ పరిశీలించగలరు. (RP) • అమరికల ద్వారా అకరణీయ సంఖ్యల యొక్క ధర్మాలను సాధారికరణ చేయగలరు. (RP) • సంఖ్యా ధర్మాలను సంకేత రూపంలో వ్యక్త పరచగలరు. (Com.) • అకరణీయ సంఖ్యలను అంతమయ్యే, అంతం కాని దశాంశ రూపాలలో వ్యక్తపరచగలరు. (Com.) • సంఖ్యారేఖపై అకరణీయ సంఖ్యలను ప్రాతినిధ్య పరిచి మరియు వాటి మధ్య ఉండే అకరణీయ సంఖ్యలను గుర్తించగలుగుతారు. (RV)	

క్ర. సం.	విషయవిభాగం, కీలకభావనలు	బోధనాభ్యసన ప్రక్రియ	అభ్యసన ఫలితాలు	బోధనాభ్యసన సామగ్రి
		• కృత్యాలను నిర్వహించుట ద్వారా వ్యక్తిగతం / జట్లలో చర్చింపచేస్తూ, సంఖ్యారేఖను ఉపయోగించి, ఏ రెండు అకరణీయ సంఖ్యల మధ్య అనంతమైన అకరణీయ సంఖ్యలను సూచించగలం అనే భావనను పెంపొందించడం. • ఉదాహరణలను పరిశీలింపచేస్తూ పూర్తి తరగతి గదిలో విద్యార్థులతో చర్చింపచేస్తూ, అకరణీయ సంఖ్యలను, దశాంశ భిన్నాలుగా, దశాంశ భిన్నాలను, అకరణీయ సంఖ్యలుగా వ్యక్తపరచడం. • ఉదాహరణలను పూర్తి తరగతిలో పరిశీలింప చేయడం ద్వారా అకరణీయ సంఖ్యలను అంతమయ్యే దశాంశం / అంతము కాని, ఆవర్తనమయ్యే దశాంశాలుగా వ్యక్తపరచడం మరియు అంతం కాని ఆవర్తనం అయ్యే దశాంశాలను అకరణీయ సంఖ్యలుగా వ్యక్తపరచడం. ఉదా: (i) $\frac{1}{5} = 0.2$ (ii) $\frac{1}{3} = 0.\overline{3}$ (iii) $0.\overline{7} = \frac{7}{9}$ (iv) $0.\overline{23} = \frac{23}{99}$		

క్ర. సం.	విషయవిభాగం, కీలకభావనలు	బోధనాభ్యసన ప్రక్రియ	అభ్యసన ఫలితాలు	బోధనాభ్యసన సామగ్రి
2.	(ii) **వర్గమూలాలు - ఘనమూలాలు** ❑ వర్గసంఖ్యలు, వర్గమూలాలు ❑ కారణాంక పద్ధతిన, భాగహార పద్ధతిన వర్గమూలాలను కనుగొనుట ❑ పైథాగరియన్ త్రికాలు ❑ ఘన సంఖ్యలు, ఘన మూలాలు (3 అంకెలు గల సంఖ్యలకు కారణాంక పద్ధతి మాత్రమే) ❑ వర్గమూలాలను, ఘన మూలాలను అంచనా వేయడం.	• ప్రమాణ చతురస్రాలను ఉపయోగించి వివిధ రకాల చతురస్రాకారాలను తయారుచేసి పరిపూర్ణ వర్గాలను పూర్తి తరగతిలో చర్చింప చేస్తూ పరిచయం చేయడం. అదే విధంగా పరిపూర్ణ వర్గాల ఉదహరణలను పరిశీలింప చేస్తూ ఖచ్చిత వర్గం మరియు వర్గ సంఖ్యల తేడాను విద్యార్థులతో పరిశీలింప చేయడం. • కొన్ని ఆసక్తికరమైన చతురస్ర అమరికలను జట్లలో పరిశీలింప చేస్తూ వర్గ సంఖ్యలపై వివిధ రకాల అమరికలను సాధారణీకంచేయడం. ఉదా: $3^2 = 9 = 4+5 = \left(\frac{3^2-1}{2}+\frac{3^2+1}{2}\right)$ $5^2 = 25 = 12+13 = \left(\frac{5^2-1}{2}+\frac{5^2-1}{2}\right)$ .... $n^2 = \left(\frac{n^2-1}{2}+\frac{n^2+1}{2}\right)$ • పూర్తి తరగతిలో పట్టిక (కృత్యం)ను పరిశీలింపచేసి జట్లలో రెండు వరుస వర్గ సంఖ్యల మధ్యగల పూర్ణసంఖ్యలను గుర్తింపచేయడం మరియు రెండు వరుస పూర్ణసంఖ్యల వర్గాలకు, వాటి మధ్య నున్న పూర్ణసంఖ్యకు గల మధ్య సంబంధమును పరిశీలింపచేయడం.	• వివిధ పద్ధతులను ఉపయోగించి సంఖ్యల యొక్క వర్గాలు, ఘనాలు, వర్గమూలాలు మరియు ఘన మూలాలను కనుగొనగలరు. (PS) • వర్గసంఖ్యలు, ఘనసంఖ్యల ధర్మాలను చెప్పగలరు మరియు పైథాగరస్ త్రికాలను సరిచూసే పద్ధతులను కనుగొంటారు. (RP) • వర్గాలు, ఘనాలు, ఘనమూలాల భావలను నిజ జీవిత వివిధ సందర్భంలో అనుసంధానం చేయగలరు. (Con.) • పరిపూర్ణ వర్గం కాని సంఖ్యల యొక్క వర్గ మూలాలు అంచనా వేసి కనుగొనగలరు. (PS) • ఘనసంఖ్యల ఘనమూలాల అంచనా వేయ గలడు. (PS)	

SCERT TELANGANA

క్ర. సం.	విషయవిభాగం, కీలకభావనలు	బోధనాభ్యసన ప్రక్రియ	అభ్యసన ఫలితాలు	బోధనాభ్యసన సామగ్రి
		• పూర్తి తరగతి గదిలో ఉదాహరణలను పరిశీలింప చేస్తూ పైథాగరియన్ త్రికములు చర్చ ద్వారా పరిచయం చేయడం వాటిని సరిచూడం ఉదా (i) $3^2 + 4^2 = 9 + 16 = 25 + 5^2$ (ii) $5^2 + 12^2 = 25 + 44 = 169 + 13^2$ (3, 4, 5), (5, 12, 13) ... పైథాగరియన్ త్రికములు • విద్యార్థులకు జట్లుగా విభజించి ప్రమాణ చతురస్రంలు కలిగిన చతురస్రాకారపు పటాలను పరిశీలింపచేస్తూ వర్గమూలాల యొక్క అవగాహనా కల్పించడం మరియు ఉదహరణలను నల్లబల్లపై రాసి పూర్తి తరగతిలో చర్చిస్తూ వరుస బేసి సంఖ్యల వ్యవకలనం ద్వారా ఇచ్చిన సంఖ్యల యొక్క వర్గమూలాలను కనుగొనే పద్ధతిపై అవగాహన కల్పించడం. • ఇచ్చిన సంఖ్యల (దశాంశ సంఖ్యలు) యొక్క వర్గమూలాలను పూర్తి తరగతిలో ఉదహరణలతో చర్చిస్తూ ప్రధాన కారణాంకాల పద్ధతి మరియు భాగహార పద్ధతి ద్వారా కనుగొనడం. • పూర్తి తరగతిలో చర్చ ద్వారా పరిపూర్ణ సంఖ్యలు కాని సంఖ్యలు కాని సంఖ్యల వర్గమూలాలను అంచనా వేయడంపై అవగాహన పెంపొందించడం.		

క్ర. సం.	విషయవిభాగం, కీలకభావనలు	బోధనాభ్యసన ప్రక్రియ	అభ్యసన ఫలితాలు	బోధనాభ్యసన సామగ్రి
		• ప్రమాణ ఘనాలతో ఏర్పడిన ఘనాకార పటాల సహాయంతో పూర్తి తరగతిలో చర్చిస్తూ ఘనసంఖ్యలను పరిచయం చేయడం. ఉదా: 1, 8, 27, 64, ... (పరిపూర్ణ ఘనాలు), అదే విధంగా వివిధ ఘన సంఖ్యల పరిశీలింపచేస్తూ వాటిలోని అంకెల అమరికలను గమనింప చేస్తూ సంఖ్యలను ఘనం చేయకుండానే వాటి ద్వారా ఏర్పడే ఘన సంఖ్యలలోని ఒకట్లస్థానంలోని అంకెను గుర్తింపచేయడం. • కొన్ని ఆసక్తికర అమరికలను సేకరించి పూర్తి తరగతిలో తదుపరి జట్లలో పరిశీలింప చేయడం ద్వారా వాటిలో ఇమిడి యున్న ధర్మాలను సాధారణీంపచేయడం. ఉదా: $1^3 + 2^3 + ... + n^2 = (1 + 2 + 3 + ... + n)^2$ • పూర్తి తరగతి గదిలో కృత్యాలను నిర్వహిస్తూ ఘనములపై భావన పెంపొందించుట. • వ్యక్తిగతం / జట్లలో కృత్యాలు నిర్వహించి ఇచ్చిన సంఖ్యల ఘనాలు / ఘనమూలమును కనుగొనే పద్ధతిపై అవగాహన కల్పించడం. • పూర్తి తరగతిలో ఉదహరణలను విద్యార్థులతో చర్చింప చేస్తూ పద సమస్యలను సాధింపచేయడం.		

ముగింపు

RTE-2009 ద్వారా బల్లో చేరిన ప్రతి పిల్లవాడు నాణ్యమైన విద్య పొందే హక్కు కల్గి ఉన్నారు. కావున తరగతి గదిలో మనబోధన నాణ్యమైన విద్య అందించే దిశలో ఉండాలి. నాణ్యమైన విద్య సాధించడం అంటే పిల్లలు వయస్సుతగ్గ తరగతి, ఆశించిన అభ్యసన ఫలితాలు సాధించడమే. ఇందుకు విద్యాశాఖ అందించిన సామాగ్రి (పోస్టరు, బ్రోచర్, కరదీపికలు)లో నిర్దేశించిన అభ్యసన ఫలితాలు గణిత పాఠ్యాంశాల ఆధారంగా సాధించాలి.

*****

3. నేషనల్ అచీవ్‌మెంటు సర్వే -ఫలితాలు-సమగ్ర విశ్లేషణ

నేషనల్ అచీవ్‌మెంటు సర్వే (NAS) – పరీక్ష :

విద్యాహక్కు చట్టం (RTE)–2009 ప్రకారం బళ్లో చేరిన ప్రతి పిల్లవాడు నాణ్యమైన విద్యపొందే హక్కును కల్గి ఉన్నాడు. ఇందుకోసం కేంద్ర మానవ వనరుల శాఖ దేశంలో పాఠశాల విద్యలో పిల్లల నాణ్యత ఎలా ఉందో తెలుసుకొని వారి అభివృద్ధికోసం పాఠశాల విద్యలో తేవాల్సిన సంస్కరణల గురించి ఆలోచన చేసింది. ఈ క్రమంలో దేశంలో అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలో నేషనల్ అచీవ్‌మెంటు సర్వే నిర్వహించి పాఠశాల విద్యలో మౌళిక సదుపాయాలు, పిల్లల నాణ్యమైన విద్య, పాఠశాలల పట్ల పిల్లల, ఉపాధ్యాయుల అభిప్రాయాలను సేకరించింది. ప్రధానంగా ఈ అధ్యాయంలో పిల్లల నాణ్యత విషయమై అభ్యసనా ఫలితాల ఆధారంగా నిర్వహించిన పరీక్ష ఫలితాలను విశ్లేషిద్దాం :

- నేషనల్ అచీవ్‌మెంటు సర్వే నవంబర్ 13, 2017న దేశవ్యాప్తంగా 3, 5, 8 తరగతుల పిల్లల ప్రగతిని (సామర్థ్యాలను) పరీక్షించుటకు నిర్వహించారు. అలాగే 10వ తరగతికి ఫిబ్రవరి 5, 2018న నిర్వహించారు.
- ఈ సర్వేను 3, 5, 8 తరగతుల పిల్లలకోసం ప్రభుత్వ, ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలల్లో విద్యనభ్యసించే వారికి నిర్వహించారు. అయితే 10వ తరగతికి మాత్రము ప్రభుత్వ, ప్రభుత్వ ఎయిడెడ్‌తో పాటు ప్రైవేటు పాఠశాలల పిల్లలకు కూడా నిర్వహించారు.
- 3, 5 తరగతులలో 45 ప్రశ్నలతో, 8వ తరగతిలో 60 ప్రశ్నలతో కూడిన ప్రశ్నాపత్రాలతో పరీక్ష నిర్వహించడమైనది. ఈ ప్రశ్నా పత్రాలను ప్రతి తరగతికి రెండు సెట్లు రూపొందించి నిర్వహించడమైనది. అయితే 10వ తరగతికి మాత్రము 60 ప్రశ్నలతో కూడిన 3 ప్రశ్నాపత్రాలు రూపొందించి పరీక్ష నిర్వహించారు.
- 3, 5 తరగతులకు 45 ప్రశ్నలను మూడు (3) విషయాంశాలైన భాష (తెలుగు / ఇంగ్లీషు / ఉర్దూ), గణితం, పరిసరాల విజ్ఞానంలో ఒక్కొక్క విషయాంశానికి 15 ప్రశ్నల చొప్పున ఇవ్వడమైనది. 8వ తరగతికి 60 ప్రశ్నలను నాల్గు (4) విషయాంశాలు భాష, గణితం, సామాన్య, సాంఘీకశాస్త్రంలో ఒక్కో విషయానికి 15 ప్రశ్నల చొప్పున ఇవ్వడమైంది. 10వ తరగతికి మాత్రము 60 ప్రశ్నలు ఒకే విషయానికి ఇవ్వడమైంది. ఇలా ప్రతి సబ్జెక్టు అనగా భాష, గణితం, సామాన్య, సాంఘీకశాస్త్రాలలో ఇవ్వబడ్డాయి.
- ఇలా రూపొందించబడ్డ ప్రశ్నా పత్రాలతో ప్రాథమిక స్థాయిలో 3, 5 తరగతులకు, ఎలిమెంటరీ స్థాయిలో 8వ తరగతికి, ఉన్నత స్థాయిలో 10వ తరగతికి మన రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ర్యాండంగా ఎంపిక చేయబడ్డ పాఠశాలల్లో ఆయా తరగతులకు పరీక్ష నిర్వహించడమైనది.
- పరీక్ష నిర్వహణ ప్రభుత్వ, ప్రభుత్వ ఎయిడెడ్, ప్రైవేట్ పాఠశాలల్లో బాలురు, బాలికలకు, గ్రామీణ ప్రాంతం, పట్టణ ప్రాంత పిల్లలకు, వివిధ సామాజిక వర్గాల పిల్లలు అందరు కూడా పాల్గొనేలా జరుపడమైంది.

- నేషనల్ అచీవ్‌మెంటు సర్వే (NAS) పరీక్ష కోసం రూపొందించిన ప్రశ్నలు నిర్దేశించిన తరగతుల సామర్థ్యాలను, ఆశించిన అభ్యసన ఫలితాలను దృష్టిలో ఉంచుకొని ఇవ్వడమైనది. అనగా ప్రతిప్రశ్న కూడా ఆయా తరగతిలో నిర్దేశించిన సిలబస్‌తో కూడి ఆశించిన అభ్యసన ఫలితం సాధించారా? లేదా? తెలుసుకోడానికి వీలుగా ఇవ్వడమైంది.
- ఈ పరీక్ష మన రాష్ట్రంలో 31 జిల్లాల్లో నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా 3వ తరగతిలో 1840 పాఠశాలల నుండి 25,910 మంది పిల్లలు, 5వ తరగతిలో 1853 పాఠశాలల నుండి 29,709 మంది పిల్లలు, 8వ తరగతిలో 1579 పాఠశాలల నుండి 37,659 మంది పిల్లలు పాల్గొన్నారు. 10వ తరగతిలో 2467 పాఠశాలల నుండి 98656 మంది పిల్లలు నేషనల్ అచీవ్‌మెంటు సర్వే (NAS) పరీక్షలో పాల్గొన్నారు.

NAS - పరీక్ష ఫలితాలు – విశ్లేషణ :

3, 5, 8 తరగతుల గణిత పరీక్ష ఫలితాలను విశ్లేషిస్తే మనము ఈ అంశాలను గమనించవచ్చు.

- 3వ తరగతి గణితంలో పిల్లలు సరిగ్గా రాసిన సమాధానాల సరాసరి 69%గా ఉంటే, 5వ తరగతిలో 56%, 8వ తరగతిలో 37%గా ఉంది. అనగా ప్రాథమిక స్థాయి గణితంలో సరైన సమాధానాలు 69%గా ఉన్నప్పటికి అంతశాతం సరైన సమాధానాలు ఉన్నత స్థాయిలో సరిగా రాయలేకపోయారు. కాగా 37%నికి తగ్గిపోయింది.
- 3వ తరగతిలో పిల్లలు సరిగా సమాధానాన్ని గుర్తించడంలో భాష (68%), పరిసరాల విజ్ఞానం (67%) కన్నా గణితం (69%)తో ముందున్నప్పటికి ఉన్నత స్థాయి గణితంలో సరైన సమాధానాలు గుర్తించడంలో అన్ని సబ్జెక్టులకన్నా వెనుకబడ్డారు. ఉన్నత స్థాయిలో భాష (53%), సాంఘీక (40%), సామాన్య (38%) కన్నా గణితంలో (37%) వెనుకబడిపోయారు.
- ఐతే 5వ తరగతిలో కూడా గణితంలో సరైన సమాధానాలు గుర్తించిన శాతం భాష (57%), పరిసరాల విజ్ఞానం (54%)తో పోలిస్తే గణితంలో 56%తో కొంత మంచి ఫలితాలే సాధించారు.
- జాతీయ స్థాయిలోని గణిత ఫలితాలతో రాష్ట్రస్థాయి ఫలితాలను పోల్చినపుడు 3, 5 తరగతుల్లో జాతీయ స్థాయి ప్రగతి (64%, 53%) కన్నా 69%, 56% ఫలితాలతో ముందున్నప్పటికి 8వ తరగతిలో మాత్రము రాష్ట్రప్రగతి జాతీయ స్థాయి ప్రగతికన్నా వెనుకబడింది. అలాగే 10వ తరగతిలో కూడా 8వ తరగతి కన్నా 3% తక్కువ ప్రగతి ఉన్నది.

తరగతి	జాతీయ స్థాయిలో సరాసరిగా సరైన సమాధానాలు గుర్తించిన శాతం	రాష్ట్రస్థాయిలో సరాసరిగా సరైన సమాధానాలు గుర్తించిన శాతం
3	64	69
5	53	56
8	42	37
10		34

SCERT TELANGANA

- ప్రాథమిక స్థాయిలో 3వ తరగతిలో 30%, అంతకన్నా తక్కువ ప్రగతి సాధించిన వారి శాతము 6.5%, 5వ తరగతిలో 15.2% ఉంటే 8వ తరగతిలో 43.4% పిల్లలు 30% శాతం వరకు మాత్రమే ప్రగతి సాధించారు. అంతేగాక 8వ తరగతిలో సుమారు 76.4% మంది పిల్లలు 50% అంతకంటే తక్కువ ప్రగతిని చూపారు.
- 75% కన్నా ఎక్కువ ప్రగతి సాధించిన పిల్లలు 3వ తరగతిలో 43.2%, 5వ తరగతిలో 23.6% పిల్లలు ఉంటే 8వ తరగతిలో 5.8% మంది పిల్లలు మాత్రమే ఉన్నారు. ఐతే 3, 5 తరగతుల్లో 50 కంటే ఎక్కువ ప్రగతి చూపిన వారి శాతము 78.2%, 58.6%గా ఉంది.
-

తరగతి	గణితంలో 30%వరకు ప్రగతి చూపినవారి శాతం	గణితంలో 30 నుండి 50% వరకు ప్రగతి చూపనవారి శాతం	గణితంలో 50 నుండి 75% వరకు ప్రగతి చూపిన వారి శాతం	75% పై ప్రగతి చూపినవారి శాతం
3	6.5	16	35	43.2
5	15.2	26	35	23.6
8	43.4	33	17	5.8

- 8వ తరగతి NAS గణిత ఫలితాలలో బాలురు, బాలికలు, గ్రామీణ, పట్టణ, ప్రభుత్వ, ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాల ఫలితాలలో ఎలాంటి వ్యత్యాసం లేదు. అన్ని విభాగాలలో ప్రగతి 37%గా ఉంది.

అభ్యసన ఫలితాల వారీగా ఫలితాల విశ్లేషణ

అ) 8వ తరగతి ఫలితాలు–విశ్లేషణ :

8వ తరగతి NAS గణిత పరీక్షలోని ఫలితాలను విశ్లేషించినపుడు పిల్లలు అతి తక్కువ ప్రగతిని కనబర్చిన ప్రశ్నలు కింది అభ్యసన ఫలితాలకు చెందినవై ఉన్నాయి. ఈ అభ్యసన ఫలితాలపై ఇచ్చిన ప్రశ్నలు సాధించడంలో అతితక్కువ ప్రగతిని ప్రదర్శించారు. ఏఏ అభ్యసన ఫలితాలకు చెందిన ప్రశ్నలు. ఎంతశాతం ప్రగతిని సాధించారో పరిశీలిద్దాం.

అభ్యసన ఫలితం కోడ్	8వ తరగతి గణితం – అభ్యసన ఫలితాలు	సరాసరి ప్రగతి శాతం
M601	పెద్ద సంఖ్యలపై సరైన ప్రక్రియలను అన్వయించడంలో ఇమిడి ఉన్న సమస్యలను సాధించగలరు.	36
M606	భిన్నాలు / దశాంశ భిన్నాల కూడిక, తీసివేతలతో కూడిన నిజజీవిత సమస్యలను సాధించగలరు.	34
M620	తరగతి గది నేల, చాక్‌పీసు డబ్బా యొక్క తలం మొదలైన ఆకారాలను నిజజీవిత సందర్భాలలో పరిశీలించి అటువంటి దీర్ఘచతురస్రాకారాల చుట్టుకొలత మరియు వైశాల్యాలను కనుగొనగల్గుతారు.	35

SCERT TELANGANA

M621	దత్తాంశాలను సేకరించి వాటిని పట్టిక, పటచిత్ర రూపం మరియు కమ్మీ చిత్రం రూపంలో ఒకక్రమ పద్ధతిలో ప్రదర్శించగలుగుతారు. మరియు వాటిపై వ్యాఖ్యాణించగలరు.	36
M702	భిన్నాల గుణకార, భాగాహారాలను వివరించగలుగుతారు.	36
M705	అకరణీయ సంఖ్యలతో కూడిన నిజీవిత సందర్భాలలో ఎదురయ్యే సమస్యలను సాధించగల్గుతారు.	41
M706	పెద్ద సంఖ్యల గుణకార, భాగహార సమస్యల సాధనలో సంఖ్యల ఘాతరూపాలను వినియోగించగలరు.	33
M707	బీజీయ సమాసాలను కూడగలరు, తీసివేయగలరు.	39
M710	శాతాలను భిన్నాలు, దశాంశ రూపాల్లోకి మార్చగలరు. అలాగే దశాంశాలను భిన్నాలు, శాతాలలోకి మార్చగలిగే సమస్యలను సాధించగలరు.	26
M717	ప్రమాణ చదరములు గల గ్రిడ్ మరియు గ్రాఫ్ పేపర్‌పై సంవృత పటాలను గీచి వైశ్యాల్యాలను అంచనా వేయగలరు.	32
M719	నిజజీవిత సందర్భాలలోని సమాచారాలను దత్తాంశంగా తీసుకొని వాటికి సగటు, మధ్యగత, బాహుళకంలను కనుగొనగలరు.	49
M721	కమ్మీ చిత్రాలను పరిశీలించి వ్యాఖ్యానించగలరు.	48
M801	అకరణీయ సంఖ్యలలోని క్రమాలను (Patterns) పరిశీలించడం ద్వారా వాటి సంకలన, వ్యవకలన, గుణకార, భాగహార ధర్మాలను సాధారణీకరించగలరు.	30
M802	ఇచ్చిన రెండు అకరణీయ సంఖ్యల మధ్య అకరణీయ సంఖ్యలను కనుగొనగలరు.	37
M803	2, 3, 4, 5, 6, 9, 11 ల భాజనీయత సూత్రాలను నిరూపించగలరు.	44
M804	సంఖ్యల వర్గాలు, ఘనాలు, వర్గమూలాలు, ఘనమూలాలను వివిధ పద్ధతుల నుపయోగించి కనుగొనగలరు.	37
M808	బీజగణిత న్యాయాలను ఉపయోగించి నిజజీవిత సమస్యలను సాధించగలరు.	50
M812	సమాంతర చతుర్భుజ ధర్మాలను సరిచూడగలరు మరియు వివిధ అంశాల మధ్య సంబంధాలను తర్కాలను ఉపయోగించి ఏర్పరచగలరు.	29
M818	దీర్ఘఘనం, క్రమస్థూపంల ఉపరితల వైశాల్యం మరియు ఘనపరిమాణములను కనుగొనగలరు.	31
M819	కమ్మీరేఖా చిత్రాలు, వృత్తరేఖాచిత్రాలను గీసి దత్తాంశాన్ని వ్యాఖ్యానించగలరు.	37

SCERT TELANGANA

ఆ) 10వ తరగతి ఫలితాలు – విశ్లేషణ :

- 10వ తరగతిలో 35% అంతకన్నా తక్కువ ప్రగతి చూపిన వారు 67% మంది పిల్లలు ఉన్నారు. 36% నుండి 50% ప్రగతిని 21% మంది పిల్లలు, 51–75% ప్రగతిని 10% పిల్లలు 76% ఆపైన ప్రగతిని 2% మంది పిల్లలు కనబర్చారు. మొత్తం 51% ఆపైన ప్రగతిని చూపిన పిల్లలు కేవలం 12% మాత్రమే ఉన్నారు.

తరగతి	35% వరకు ప్రగతి చూపినవారి శాతం	36 నుండి 50 వరకు ప్రగతి చూపనవారి శాతం	51 నుండి 75 వరకు ప్రగతి చూపిన వారి శాతం	76 నుండి 100వరకు ప్రగతి చూపిన వారి శాతం
10	66.91	20.51	10.31	2.27

- రాష్ట్రంలలోని 31 జిల్లాల్లో కేవలం 13 జిల్లాల పిల్లలు మాత్రమే కనీసం 35% ప్రగతి కన్నా కొంచెం ఎక్కువ ప్రగతిని మాత్రము ప్రదర్శించగలిగారు. 18 జిల్లాల పిల్లలు 35% కన్నా తక్కువ ప్రగతిని కనబర్చారు. రాష్ట్రంలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాలలో 31 జిల్లాలు కూడా కనీసం 50% పైగానే ప్రగతి కనబర్చిన, NAS లో 50% కన్నా తక్కువ ప్రగతి కనబర్చడం ఆలోచించాల్సిన అంశం.

- 10వ తరగతి NAS పరీక్షలో బాలురు 34.48% ప్రగతిని కనబరిస్తే, బాలికలు 34.03% ప్రగతిని కనబర్చారు. వీరిద్దరి మధ్య ప్రగతిలో పెద్ద తేడాలేదు. ఇంచుమించుగా బాలురు, బాలికలు సమాన ప్రగతినే కనబర్చారు.

- గ్రామీణ ప్రాంత పిల్లలు (33.57%) కన్నా పట్టణ ప్రాంత పిల్లలు (35.99%) కొంచెం ఎక్కువ ప్రగతి (2%)ని 10వ తరగతి NASలో కనబర్చారు. గ్రామీణ ప్రాంత పిల్లలు ప్రగతిని కనబరచడంలో ఎందుకు వెనుకబడుతున్నారో ఆలోచించాలి.

- 10వ తరగతి NAS ఫలితాలలో ప్రభుత్వ (31.85%), ప్రైవేటు (38.60%) పాఠశాలలను పరిశీలిస్తే ప్రగతి శాతం వ్యత్యాసం 7%గా ఉంది. ఒక్క హైద్రాబాదు మినహా అన్ని జిల్లాల్లో కూడా ప్రభుత్వబడుల్లో పిల్లలకన్నా ప్రైవేటు పాఠశాలల్లో చదివే పిల్లలే ఎక్కువ ప్రగతిని కనబర్చారు. అయితే ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలల్లో చదివే పిల్లలు ఇంకా అతి తక్కువ ప్రగతిని కనబర్చారు.

- రాష్ట్రస్థాయిలో 10వ తరగతి గణితములో పిల్లలు సాధించిన ప్రగతి 34.22%, అయితే పిల్లల ప్రగతిని గణితంలో వివిధ రంగాల వారీగా పరిశీలించినపుడు ఇలా ఉన్నాయి.

- అన్నింటికన్నా ఎక్కువ ప్రగతిని త్రికోణమితి 36.59%, సంభావ్యత 36.55% అంశాలలో చూపిస్తే, అన్నింటికంటే తక్కువ ప్రగతి వైశ్లేషిక రేఖాగణితంలో 29.18% కనబర్చారు.

- బీజగణితంలో 35.63%, జ్యామితీలో 33.95%, సంఖ్యావ్యవస్థలో 33.83%, సాంఖ్యకశాస్త్రంలో 33.12%, క్షేత్రమితిలో 32.60% ప్రగతిని కనబర్చారు.

SCERT TELANGANA

- గణితంలో ప్రగతి శాతం 35% కన్నా తక్కువ ఉన్నప్పటికి త్రికోణమితి, సంభావ్యత, బీజగణిత అంశాలలో సరాసరి ప్రగతి 35% కన్నా ఎక్కువ కనబర్చారు.
- బీజగణితంలో 10 జిల్లాలు 35% కన్నా ఎక్కువ ప్రగతిని కనబరిస్తే, త్రికోణమితితో 19 జిల్లాలు, సంభావ్యతలో 18 జిల్లాలు 35% కన్నా ఎక్కువ ప్రగతి కనబర్చాయి.
- వైశ్లేషిక రేఖా గణితంలో అతి తక్కువ ప్రగతి 29.18% ఉన్నప్పటికి రెండు జిల్లాలో మాత్రము 35% కన్నా ఎక్కువ ప్రగతిని చూపాయి.
- క్షేత్రమితి, జ్యామితి, సంఖ్యావ్యవస్థ, సాంఖ్యాకశాస్త్రంలో ప్రగతి 35% కన్నా తక్కువ ఉన్నప్పటికి క్షేత్రమితిలో 7 జిల్లాలు, జ్యామితిలో 11 జిల్లాలు, సాంఖ్యాకశాస్త్రంలో 7 జిల్లాలు, సంఖ్యావ్యవస్థలో 12 జిల్లాలు మాత్రము 35% కన్నా కొంచెం ఎక్కువ ప్రగతిని ప్రదర్శించాయి.
- వైశ్లేషిక రేఖాగణితం, క్షేత్రమితి, సాంఖ్యకశాస్త్రం, సంఖ్యావ్యవస్థలోని అంశాలు పిల్లలు చాలా సులువుగా చేయగలరని ఉపాధ్యాయులు అభిప్రాయం వ్యక్తపరుస్తున్నప్పటికి ఈ అంశాలలో పిల్లలు సరైన ప్రగతిని కనబర్చకపోవడం ఆలోచించాల్సిన అంశం.

నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే పరీక్ష ఫలితాల్లో గమనించదగ్గ అంశాలు :

- గణితంలో 3, 5, 8, 10 తరగతుల ఫలితాలను విశ్లేషిస్తే తరగతి పెరిగిన కొలది పిల్లల ప్రగతి తగ్గుతూపోవడం సీరియస్‌గా ఆలోచించాల్సిన అంశం. అభ్యసన ఫలితాలు, వాటి స్థాయి పెరుగుతూ ఉంటే పిల్లలు వాటిలో వెనుకబడడానికి గల కారణాలు ఉపాధ్యాయులు విశ్లేషించాల్సిన అవసరం ఉంది.
- కింది నుండి పై స్థాయి వరకు అభ్యసన ఫలితాలు ఒక క్రమపద్ధతిలో, ఒక దానితో ఒకటి అనుసంధానం కల్గి ఉన్నపపటికి వాటి సాధన ఎందుకు కష్టమవుతుందో ఉపాధ్యాయులు ఆలోచించాల్సిన అవసరం ఉంది.
- 3, 5 తరగతుల్లో కొన్ని అభ్యస ఫలితాల్లో 70% పైగా ప్రగతిని కనబరచినప్పటికి అదే అభ్యసన ఫలితానికి చెందిన పై తరగతి సామర్థ్యాలలో అతి తక్కువ ప్రగతిని కనబర్చడం గమనించడమైంది.
- ఉన్నత స్థాయిలో 8, 10 తరగతుల్లో కొత్తగా చేర్చిన విషయాంశాలలో ఎక్కువ ప్రగతి కనబర్చినప్పటికి కింది స్థాయితో ముడిపడి ఉన్న విషయాంశాలలో తక్కువ ప్రగతి కనబర్చడం.

  ఉదా:- త్రికోణమితి, సంభావ్యతలో ఎక్కువ ప్రగతి కనబరిస్తే, సంఖ్యాకశాస్త్రం, జ్యామితీ, సంఖ్యావ్యవస్థ మొదలగు వాటిలో తక్కువ ప్రగతి కనబర్చడం.
- భిన్నాలు, దశాంశ భిన్నాలు, శాతాలు, వైశ్లేషిక రేఖాగణితం, తార్కికతతో కూడ రీజనింగ్ అంశాలలో కూడా అతి తక్కువ ప్రగతిని కనబర్చడం.
- బీజీయ న్యాయాలు ఉపయోగించి సమస్యలు సాధించే పిల్లలు 50% ఉన్నప్పటికి బీజీయ సమాసాల కూడిక, తీసివేత సమస్యలు సాధించే వారు 39%మే ఉండడం.
- గ్రాఫ్‌లను, పటాలు విశ్లేషించి సమస్యలు సాధించడం వంటి వాటిలో తక్కువ ప్రగతి కనబరచడం.

నేషనల్ అచీవ్‌మెంటు సర్వే – NAS - 10వ తరగతి (SSC) – పిల్లల ప్రగతి – వివరాలు

గణితం

S.No.	Name of the Dist.	0-35%	36-50%	51-75%	76-100%
1.	Mahaboobnagar	69.17	18.57	10.73	1.53
2.	J.Gadwal	72.54	17.61	9.66	0.19
3.	Wanaparthy	76.48	17.38	5.52	0.62
4.	Nagar Kurnool	73.91	18.80	6.57	0.73
5.	Ranga Reddy	58.22	23.06	14.37	4.35
6.	Medchal	54.06	25.46	15.31	5.17
7.	Vikarabad	83.87	12.33	3.42	0.38
8.	Hyderabad	59.32	22.81	14.45	3.42
9.	Medak	76.86	17.67	5.30	0.18
10.	Sanga Reddy	57.19	23.22	15.25	4.33
11.	Siddipet	54.98	25.83	16.61	2.58
12.	Kama Reddy	67.90	22.14	9.23	0.74
13.	Nizamabad	63.10	24.42	11.41	1.07
14.	Adilabad	68.33	20.74	9.07	1.85
15.	Nirmal	75.00	17.04	7.04	0.93
16.	K.b. Asifabad	78.84	15.36	5.43	0.37
17.	Manchiryal	60.98	23.14	12.94	2.94
18.	Karimnagar	50.42	25.42	17.29	6.88
19.	Peddapalli	61.54	23.49	12.47	2.49
20.	Jagityala	77.53	14.37	7.09	1.01
21.	R.Siricilla	62.45	21.52	13.50	2.53
22.	Warangal (R)	70.35	17.75	10.82	1.08
23.	Warangal (U)	46.47	28.63	15.69	9.22
24.	P.J.Bhupalapally	68.50	22.75	7.50	1.25
25.	Jangaon	64.84	23.58	10.37	1.22
26.	Mahaboobabad	70.22	19.33	8.28	2.17
27.	Khammam	68.61	19.36	7.89	4.14
28.	Bhadradri	74.76	17.33	6.97	0.94
29.	Nalgonda	68.60	18.41	10.85	2.13
30.	Suryapet	64.89	20.12	12.03	2.96
31	Yadadri	73.31	18.80	6.77	1.13
	State	**66.91**	**20.51**	**10.31**	**2.27**

SCERT TELANGANA

రంగం (అంశం) వారీగా పిల్లలు సాధించిన ప్రగతి (సరిగా చేసిన %) - 10వ తరగతి

గణితం

S.No.	Name of the District	Maths	బీజగణితం Algebra	వైశ్లేషిక Co-ordinating Geometry	క్షేత్రమితి Mensuration	జ్యామితీ శాస్త్రం Geometry	సాంఖ్యాక Statistics	త్రికోణమితి వ్యవస్థ Trignometry	సంఖ్యా Number System	సంభావ్యత Probability
1.	Mahaboobnagar	33.42	34.81	30.49	31.82	32.18	33.37	35.07	35.21	36.94
2.	J.Gadwal	32.35	34.30	27.08	31.23	32.58	30.50	33.33	29.73	32.95
3.	Wanaparthy	30.76	32.33	24.68	28.83	32.03	28.29	30.29	29.86	32.75
4.	Nagar Kurnool	30.98	31.43	27.62	29.38	31.08	31.47	34.69	27.68	30.29
5.	Ranga Reddy	37.73	39.87	32.07	35.02	37.29	35.44	41.71	36.14	42.19
6.	Medchal	39.19	41.62	33.89	37.58	38.58	36.94	42.23	36.69	42.34
7.	Vikarabad	28.56	30.27	22.58	27.52	28.56	27.58	28.79	27.77	30.14
8.	Hyderabad	37.24	39.20	34.73	35.16	35.31	36.38	42.23	36.47	41.41
9.	Medak	30.55	31.93	24.68	30.59	29.69	30.86	31.03	32.01	31.57
10.	Sanga Reddy	37.82	38.46	32.81	35.65	36.21	38.20	43.42	42.26	41.65
11.	Siddipet	38.18	39.79	33.33	35.01	36.88	39.10	42.87	39.30	39.88
12.	Kama Reddy	32.69	33.85	28.47	31.23	31.63	32.14	35.43	34.07	36.90
13.	Nizamabad	34.30	34.45	29.89	32.85	34.07	33.89	38.08	33.69	38.09
14.	Adilabad	33.23	34.74	27.22	31.87	32.44	32.31	35.82	35.00	36.54
15.	Nirmal	31.20	32.92	26.67	30.82	31.22	29.38	31.06	31.79	31.30
16.	K.b. Asifabad	29.51	30.11	25.53	28.77	29.36	28.74	30.29	30.62	32.27
17.	Manchiryal	36.39	37.80	29.74	34.05	35.62	34.84	41.46	35.59	41.83
18.	Karimnagar	40.74	42.45	35.63	37.03	40.60	38.99	44.83	40.63	44.58
19.	Peddapalli	35.98	37.61	30.49	32.8	35.97	34.24	39.29	38.63	36.69
20.	Jagityala	30.93	31.94	27.13	30.31	31.58	29.60	30.52	29.72	33.27
21.	R.Siricilla	35.55	35.81	31.22	32.38	35.86	34.50	40.15	35.97	38.36
22.	Warangal (R)	32.90	34.97	26.19	31.83	33.93	29.49	33.41	29.40	35.10
23.	Warangal (U)	42.49	45.20	37.65	39.44	41.00	40.34	48.16	44.28	43.63
24.	P.J.Bhupalapally	33.18	34.78	25.00	32.13	34.08	32.43	32.94	32.58	34.08
25.	Jangaon	34.17	34.44	30.49	32.04	34.70	33.84	36.61	35.16	33.50
26.	Mahaboobabad	32.95	33.85	28.40	30.72	33.40	31.85	35.06	31.95	34.98
27.	Khammam	34.49	36.66	29.57	33.62	34.55	32.24	35.29	30.48	37.41
28.	Bhadradri	32.25	33.78	26.62	32.60	31.82	31.56	33.47	29.57	32.77
29.	Nalgonda	34.20	35.57	27.78	33.35	33.97	32.95	36.09	34.11	36.72
30.	Suryapet	35.36	36.93	28.73	34.13	35.33	33.76	38.05	33.66	37.97
31	Yadadri	31.88	33.15	27.51	30.65	32.45	30.88	32.37	28.48	34.59
	State	**34.22**	**35.63**	**29.18**	**32.60**	**33.95**	**33.12**	**36.59**	**33.83**	**36.55**

10వ తరగతి గణితం – లింగం, గ్రామీణ, పట్టణ, యజమాన్యాల వారీగా పిల్లల ప్రగతి

క్ర.సం.	జిల్లా పేరు	బాలురు % సరిగాచేసినవి	బాలికలు % సరిగాచేసినవి	గ్రామీణ % సరిగాచేసినవి	పట్టణ % సరిగా	ప్రభుత్వ % సరిగాచేసినవి	ప్రభుత్వ–ఎయిడెడ్ % సరిగాచేసినవి	ప్రైవేటు % సరిగాచేసినవి
1.	Mahaboobnagar	32.84	33.99	31.62	37.28	31.77	25.42	38.74
2.	J.Gadwal	33.83	31.11	32.19	32.97	29.84	27.29	38.46
3.	Wanaparthy	31.11	30.52	30.76	30.78	28.91	-	36.65
4.	Nagar Kurnool	31.51	30.58	30.76	31.46	29.32	-	35.41
5.	Ranga Reddy	37.68	37.78	33.38	40.90	29.66	-	41.01
6.	Medchal	38.40	39.91	34.64	40.41	29.91	-	41.11
7.	Vikarabad	29.82	27.51	27.87	30.89	27.10	32.41	34.54
8.	Hyderabad	39.04	35.82	48.17	37.03	40.70	29.83	37.33
9.	Medak	31.25	29.94	30.65	29.37	29.54	25.95	38.46
10.	Sanga Reddy	37.75	37.88	38.03	37.30	36.23	-	40.75
11.	Siddipet	36.76	39.34	37.33	40.36	37.15	-	42.24
12.	Kama Reddy	33.63	31.95	32.49	34.00	31.81	-	36.11
13.	Nizamabad	33.97	34.63	33.85	35.34	32.57	35.68	35.99
14.	Adilabad	33.11	33.31	33.68	32.10	32.91	27.14	34.57
15.	Nirmal	31.10	31.29	31.13	31.34	30.32	-	32.85
16.	K.b. Asifabad	31.30	28.12	28.60	33.78	28.36	36.02	34.82
17.	Manchiryal	36.14	36.58	37.39	34.64	35.75	37.78	37.29
18.	Karimnagar	41.05	40.44	38.73	43.47	35.74	30.27	45.45
19.	Peddapalli	36.83	35.37	34.92	37.39	32.50	24.44	39.86
20.	Jagityala	30.47	31.27	29.97	32.83	29.18	-	33.89
21.	R.Siricilla	35.14	35.86	35.05	36.75	34.39	-	38.76
22.	Warangal (R)	34.50	31.69	32.49	37.35	29.93	-	38.84
23.	Warangal (U)	43.03	41.98	39.06	43.44	36.70	37.33	45.87
24.	P.J.Bhupalapally	31.66	34.48	33.34	31.67	31.02	-	40.51
25.	Jangaon	33.06	35.17	33.35	38.98	32.62	26.00	39.00
26.	Mahaboobabad	33.36	32.65	31.87	38.71	31.32	-	39.73
27.	Khammam	35.32	33.78	29.97	41.69	29.53	32.67	42.75
28.	Bhadradri	32.91	31.57	32.42	31.62	30.43	28.55	37.81
29.	Nalgonda	34.45	33.92	31.95	38.40	31.19	34.47	39.19
30.	Suryapet	35.99	34.74	33.70	38.98	31.61	30.83	41.54
31	Yadadri	31.93	31.83	31.23	34.61	29.46	-	37.11
	State	**34.48**	**34.03**	**33.57**	**35.99**	**31.85**	**30.71**	**38.60**

*****

SCERT TELANGANA

4. అభ్యసన ఫలితాల సాధన - వ్యూహాలు- తరగతి గది అన్వయం

గణితంలో అమలుపరచదగిన బోధనా వ్యూహాలు కొన్నింటిని గూర్చి చర్చించండి.

ఇపుడు అభ్యసన ఫలితాలను తరగతి గదిలో / తరగతి గదిబయట పిల్లలు సాధించడానికి వ్యూహాలను, కృత్యాలను నిర్మించగలమా? అవును, మనమందరమూ నిర్మించగల సామర్థ్యం గలవారమే.

అయితే పిల్లలు ఇష్టంగా, ఉత్సాహంగా కృత్యాల్లో పాల్గొంటు తమ అనుభవాల ద్వారా నూతన జ్ఞానాన్ని నిర్మించుకుంటారు. ఈ సమయంలో పిల్లలు బహుళకోణాల్లో ఆలోచించగలగాలి, తమ పూర్వ జ్ఞానాన్ని వినియోగించుకోగలగాలి, తోటివారితో చర్చించగలగాలి, పాఠ్యపుస్తకంతో మరియు TLM, ఉపాధ్యాయుడు, సమవయస్కులతో ప్రతిచర్యలతో పాల్గొనగలగాలి.

అపుడే పిల్లలు తాము పొందవలసిన జ్ఞానాన్ని పొందడం ద్వారా అభ్యసన ఫలితాలను సాధించగలుగుతారు.

దీనికై
- మేథోమథనం (Brain Storming)
- చర్చ (Discussion)
- కృత్యాలు (జట్ల / వ్యక్తిగత / పూర్తి తరగతి) (Group activities / individual / whole class)
- పరిశీలనలు (Observation)
- ప్రయోగాలు (Experiments)
- ఆగమనచింతన (Inductive reasoning)
- నిగమనచింతన (Deductive reasoning)
- విశ్లేషణ (Analysis) మొదలగు కొన్ని వ్యూహాలు అమలుపరచవచ్చు.

అభ్యసన ఫలితాలను పిల్లలు సాధించుటకై అమలు పరచవలసిన వ్యూహాలు / కార్యక్రమాలు గురించి కొన్ని ఉదాహరణలు పరిశీలిద్దాం ! (మాదిరి తరగతి గది అన్వయం (Exemplar)ను పరిశీలించి చర్చిద్దాం.)

పై కొన్ని అభ్యసన వ్యూహాలను గురించి చర్చిద్దాం.

మేథోమథనం (Brain Storming) :-

"మేథోమథనం" వ్యూహాన్ని ముఖ్యంగా పిల్లలను ఆలోచింపజేయుటకు, వారి అభిప్రాయాలను తెలుసుకునేందుకు ఉపయోగిస్తాం.

SCERT TELANGANA

- అభ్యసన ప్రక్రియలలో పిల్లలకు ఏదేని నూతన భావన పరిచయం చేయుటకు, దానికి ముందు పిల్లలకు అవసరమయిన పూర్వభావనల గురించి ఏమేరకు తెలుసో పరిశీలించుటకు "మేథోమథనం" వ్యూహాన్ని ఉపయోగించవచ్చు.
- భావనల అవగాహన జరిగిన తర్వాత ఆ భావనతో ఇమిడిఉన్న సమస్యసాధనకు వివిధ పద్ధతుల గురించి ఆలోచింపజేయు సందర్భంలో లేదా నిజజీవితంలో ఆ భావన ఇమిడి ఉన్న సమస్యలు ఏయే సందర్భాలలో ఎదురవుతాయో ఆలోచింపజేయునపుడు మేథోమతనంను ఉపయోగించవచ్చు.

చర్చ (Discussion) :-

బోధన అభ్యసన ప్రక్రియలలో భాగంగా పిల్లలు నేర్చుకోబోయే భావనను పరిచయంచేయుటకు వివిధ సందర్భాలను పూర్తి తరగతిలో చర్చించడం.

- భావన అవగాహన సమయంలో పిల్లలు జట్లలో తోటి పిల్లలతో వివిధ అంశాలు, అనుభవాలను పంచుకుంటూ నూతన భావనను నిర్మించుకొనే సందర్భంలో చర్చలు జరుపవచ్చు.
- పిల్లలు వ్యక్తిగతంగా ఒక భావనపై తమ అవగాహనలో ఏదైనా లోపం ఉంటే సవరించుకొనుటకు వీలుగా వివిధ కృత్యాల్లో పాల్గొంటూ జట్లలో లేదా పూర్తి తరగతిలో చర్చల జరుపవచ్చు.

కృత్యాలు (Activities) :-

పిల్లలు స్వయంగా తరగతి గదిలో పాల్గొనగలిగితే వారు ఆలోచనలు ప్రారంభిస్తారు. ఇంకా కృత్యాలలో తోటి వారితో పాల్గొనడం వల్ల ఉత్సాహంగా అభ్యసించుటకు అవకాశం కలదు.

- "పనిచేయడం ద్వారా అభ్యసించడం" ద్వారా భావనలను అవగాహన చేసుకొనుటకు సులభమగును.
- ఒక భావనకు సంబంధించి జ్ఞాన నిర్మాణం చేసుకొనుటకు ముందుగా పిల్లలు తగిన పూర్వజ్ఞానాన్ని పొంది ఉన్నారా? లేదా? తెలుసుకొనుటకు కృత్యాలు నిర్వహించవచ్చు.
- భావనను అవగాహన చేసుకొనుటకు పిల్లలకు తగిన బోధనాభ్యసన సామాగ్రిని అందించి కృత్యాన్ని నిర్వహించవచ్చు.
- కృత్యాలను వాటి స్వభావాన్ని బట్టి వ్యక్తిగతంగా/జట్లలో/పూర్తితరగతిలో నిర్వహించవచ్చు.
- భావన పరిచయమునకు సంబంధించిన కృత్యాలు పూర్తితరగతిలో ఇంకా భావన అవగాహనకు సంబంధించిన కృత్యాలు జట్లలో/వ్యక్తిగతంగా నిర్వహించవచ్చు.

SCERT TELANGANA

- కృత్యాలు ఇచ్చేముందు వాటిని లక్ష్యాత్మకంగా రూపొందించుకొని తగు సూచనలను ఇచ్చి పిల్లలను కృత్యాలలో పాల్గొనేలా చూడాలి.
- పిల్లలందరూ స్వయంగా కృత్యాలలో పాల్గొని అనుభవాలు గడించేలా (తరగతి గదిలో/తరగతి గదిబయట) ప్రోత్సహించడం వల్ల గణిత భావనలను విస్తృతంగా అవగాహన చేసుకోగలరు.

పరిశీలన (Observation) :-

పిల్లల్లో పరిశీలన సామర్థ్యం ఎక్కువగా ఉంటుంది. పరిశీలనల ద్వారా గణిత భావనలు అవగాహన పరుచుకునే అవకాశం ఉంది.

- పరిసరాలలో పిల్లలు పరిశీలనలు జరపడం వల్ల సౌష్ఠవత సరూపకత లాంటి భావనలు అవగాహన చేసుకునే సందర్భం.
- తరగతి గదిలో బోధనాభ్యసన ప్రక్రియలలో నల్లబల్లపై ఇవ్వబడిన క్రమాలను పరిశీలించడం ద్వారా భావనలను అవగాహన చేసుకోవడం.
- పిల్లలు తాము సాధారణీకరణలు చేయుటకు కొన్ని క్రమాలు, వస్తువులు, ఉదాహరణలు, వాటి ధర్మాలు, వాటి లక్షణాలు పరిశీలించడం చేయాలి.
- పిల్లలు తోటిపిల్లలతో చర్చించేక్రమంలో వారి సమస్యా సాధనా క్రమాన్ని పరిశీలించి తాము స్వయంగా సమస్యా సాదనకు సంసిద్ధులవుతారు.

ప్రయోగాలు (Experiments) :-

కొన్ని గణిత భావనలను అవగాహన చేసుకొనుటకు, కొన్ని జ్యామితీయ ఆకారాల ధర్మాలు, లక్షణాలు అవగాహన చేసుకొనుటకు ప్రయోగాలు చేయవలసి ఉంటుంది.

ఉదా॥ త్రిభుజంలోని అంతరకోణాల మొత్తం, బాహ్యకోణాల మొత్తం తెలుసుకొను సందర్భంలో

బీజీయ న్యాయాల జ్యామితీయ నిరూపణ చేయడంలో

- భావనలను అర్థవంతంగా నేర్చుకోవడంలో, తాత్విక చింతనను పెంపొందించుకొనుటకు
- తరగతి గదిలో బోధించిన భావన/విషయంను విస్తృతంగా అవగాహన చేసుకొనుటకు వీలయిన సందర్భాలలో ప్రయోగాలు చేయవలసి ఉంటుంది.
- ప్రయోగాలలో పాల్గొనడం వల్ల స్వీయ అనుభవాలు తద్వారా భావనపై పట్టు కలిగి వినియోగితా సామర్థ్యం పెంపొందించుకుంటారు.

SCERT TELANGANA

ఆగమన చింతన (Inductive reasoning) :-

గణిత అభ్యసనలో ముఖ్యమైనది ఇది. ప్రత్యేక అంశం నుండి సార్వత్రికతకు దారి తీసేది ఆగమన చింతన.

- క్రమాలను పరిశీలించడం.
- క్రమాలలోని ఇమిడిఉన్న నియమాన్ని (తర్కములో కూడిన వాదన నేర్పరుచుకోవడం ద్వారా) గుర్తించడం.
- ఆ నియమాన్ననుసరించి క్రమాన్ని కొనసాగించగలగడం.
- తద్వారా సాధారణీకరణ చేయగలగడం.
- సూత్రీకరణ చేయగలగడం.

ఈ వ్యూహం పిల్లలు పూర్తి తరగతిలో విషయాన్ని చర్చిస్తూ వస్తువులను, క్రమాలను పరిశీలింపజేస్తూ నిర్వహించవచ్చు. లేదా జట్లలో (చిన్న గ్రూపుల్లో) నిర్వహించవచ్చు.

ఉదా: 1) $2 = 2$ $\qquad$ $2 \times 2 \times 2 \times 2 = 2^4$

$2 \times 2 \times 2^2$ $\qquad$ $2 \times 2 \times 2 \times 2 \times \ldots$ (10 సార్లు) $= 2^{10}$

$2 \times 2 \times 2 = 2^3$ $\qquad$ $a \times a \times a \ldots$ (50 సార్లు) $= ?$

2. త్రిభుజాలలోని అంతర కోణాలను కొలిచి చూడడం ద్వారా



(i) $\qquad$ (ii) $\qquad$ (iii)

$90^0 + 30^0 + 60^0 = 180^0$ $\qquad$ $60^0 + 60^0 + 60^0 = 180^0$ $\qquad$ $50^0 + 80^0 + 60^0 = 180^0$

త్రిభుజంలోని అంతరకోణాల మొత్తం $= 180^0$ అని సాధారణీకరణచేయడం.

3. $1 = 1$

$1 + 3 = 4 = 2^2$

$1 + 3 + 5 = 9 = 3^2$

$1 + 3 + 5 + 7 = 16 = 4^2$

$1 + 3 + 5 + 7 + \ldots\ n = n^2$గా సాధారణీకరించగలగడం.

SCERT TELANGANA

నిగమన చింతన (Deductive reasoning) :–

సార్వత్రిక నుండి ప్రత్యేకాంశమునకు దారి తీయడం ఇందులోని ప్రత్యేకత. ఒక నూతన భావనను అవగాహన చేసుకొనుటకు అంతకు ముందు సాధారణీకరణ చేసిన భావనలను ఉపయోగించుకోవడం.

ఉదా: 1) $a^0 = 1\ (a \neq 0)$ అనే అవగాహన చేసుకొనుటకు అంతకు ముందు చేసిన సాధారణీకరణలను ఉపయోగించడం.

$$\frac{a^m}{a^m} = \frac{a \times a \times a \times ......(m \quad)}{a \times a \times a \times a \times .....(m \quad)} = 1 = a^{m-m} = a^0 = 1$$

- తరగతి గదిలో పిల్లలు బోధనాభ్యసన ప్రక్రియల్లో పాల్గొనే సమయంలో నూతన భావనల అవగామన అవసరమైన సూత్రాల ద్వారా (సాధారణీకరణల ద్వారా) కొత్త సూత్రాలను ఉత్పాదించగలిగేలా ప్రోత్సహించాలి.

ఉదా: స్థూపం వక్రతల వైశాల్యం కనుగొను సందర్భంలో దీర్ఘచతురస్ర వైశాల్యం సూత్రాన్ని ఉపయోగించడం.

Mind map :-

- పిల్లలు ఒక భావన గురించి చర్చించు సందర్భంలో
- లేదా ఒక భావన అవగాహన చేసుకొనుటకు ఉపయుక్తమగు పూర్వభావనల గుర్తింపు సందర్భంలో
- తాము అభ్యసించిన అంశాన్ని పునర్వమర్శ చేసుకొను సందర్భంలో
- ఒక విషయం / భావనకు సంబంధించిన సాధారణీకరణలు, సూత్రాలను వాటిలోని అంశాలను గురించి వాఖ్యానించు సందర్భంలో "Mind map"ను ఉపయోగిస్తాం.

ఇక కొన్ని అభ్యసన ఫలితాలు తరగతి గదిలో ఎలా సాధించగలమో కొన్ని ఉదాహరణల ద్వారా చర్చిద్దాం.

*****

SCERT TELANGANA

(i) Multiplies algebraic expressions (Class VIII)

1. **Learning outcome :** Multiplies algebraic expressions.
2. **Identification of related concept**
   - Multiplication of monomial with monomial.
   - Multiplication of monomial with binomial.
   - Multiplication of binomial with binomial.

   i. **Prerequisites:**
      - Algebraic expression, like terms, unlike terms, monomial and binomial.
      - Coefficient
      - Laws of Indices
      - Distributive property.
3. **Pedagogical Process :** Contexts are provided to make learner understand the need for multiplying a monomial with a monomial, a monomial with a binomial and a binomial with a binomial and also to asses the prerequisite abilities of the learner.

   There are some bananas and some mangoes in a Basket. The cost of each banana is Rs.3/- and the cost of each mango is Rs.10/- what is the total cost of the Basket? ($3x + 10y$).

Activity-1 (Group activity or whole classroom activity)

- Add x mangoes to the number you assumed

  ($3x$ or $x + a$)
- Add y bananas to the number you assumed

  ($2y$ or $y + b$)
- Can you find the total number of bananas and mangoes in the basket now ?
- Can you write in expression form?
- Write the coefficients of the thus formed (2 or 1)

  $a + a + a =$______. $a \times a \times a =$ ______
- Which of the following is correct?

  A) $2 (3 + 5) = 2 \times 3 + 5 \times 3$ B) $2 (3 + 5) = 2 \times 3 + 2 \times 5$

  C) $2 (3 + 5) = 2 \times 3 + 5 \times 5$ D) $2 (3 + 5) = 3 \times 3 + 2 \times 5$
- What do you say about the value of $a (b + c)$?

SCERT TELANGANA

i) Conceptual understanding

Group Activity 2 :

Observe the following figures and evaluate their areas.



Fig. 1



Fig. 2



Fig. 3

- Let the students are asked the following questions in their respective groups
- From the above figures (1), (2) and (3)
  - ☞ What do you say about a, $3x$, $2x$, $5x$ and $3y$? (monomials)
  - ☞ What are the coefficients of a^2, bx^2 and $15xy$?
  - ☞ What is the exponent or index in $6x^2$?
  - ☞ What are the exponents of x and y in $15xy$?
  - ☞ Are z^2, $6x^2$ and $15xy$ monomials or not? Justify.

Through discussions they explore as follows.

A monomial multiplied by a monomial always gives a monomial.

Group Activity 3 :



- Increase the $2x$ by 3 in Fig (2).
- Now its measurements are $3x$ and $(2x + 3)$
- The area of the adjacent figure is $3x \times (2x + 3)$
- In the above expression, identify monomial and binomial.
- Four flash cards are supplied to the groups and asked to simplify the expressions given on the cards.

eg: 1) $a \times 3a$ _____

2) $x (x + 2)$ _____

3) $3x (x + y)$ _____

4) $p (q - 3)$ _____

They are asked to display on charts.

Material required

1) Flash cards
2) Charts

From the above observations, what is the end product if a monomial is multiplied by a binomial?

- Product of a monomial and a binomial is ____________

SCERT TELANGANA

- By their discussion students will be able to conclude as below.

A monomial multiplied by a binomial always gives a "binomial".

Group Activity 4 :

- Increase the Measurement of square by 2 and 3 to form a rectangle.
- Asked to find its area.
- The area of fig (4) is $(a + 3) \times (a + 2)$.
- In the above expression, identity the binomials.



Fig. 4

- Apply the distributive law to the above expression and form the algebraic expression.
- Let them be given 4 or 5 flash cards asked to discuss among the groups and to present charts from the algebraic expressions thus formed, what is the end product of these Binomials?

The product of two Binomials need not be always a Binomial.

Material required :

1) Flash cards
2) Charts

4. Procedural knowledge :

Group Activity 5 :

- Let the students be formed into 4 or 5 groups
- They will be supplied with set of flash cards each card is represented are expressed in terms of monomials. Asked to find the area of each rectangle for the given dimension.
- Through group discussion, each group find the area of the rectangles and express it in the form of algebraic expressions.
- Each group will present on charts in the form of tables.

They will try to find the reasons.

Sl.No.	Area	Algebraic expression	No. of terms
1.			
2.			
3.			
4.			

Material required

1) Flash Cards
2) Charts

Problems (suggested)

1) $3y(x - y)$ 2) $x(x - 3)$ 3) $x(x + y)$ 4) $(x + 1)(x - 3)$

Note : Find the number of terms and ask them present on their respective charts. Is number of terms in the product of algebraic expressions thus formed are same why? Try to findout the reasons.

5. Possible evidences :

Students would be able to form an Algebraic expression through different context situations. Concludes the product of two monomials and a monomial with a binomial by observing the process and patterns of multiplication of two monomials and a monomial with a binomial.

Solve the problem as the product of two binomials based on principles of a monomial with a monomial, a monomial with a binomial and distributive property.

6. Self Assessment (Rubrics)

Criteria	Excellent	Average	Minimal	Needs improvement
Preconcepts of algebraic expression				
Areas of plane figures				
Multiplication of bionomials				
Application to real life situation				

7. Extended activity :

Students are given 2 or 3 questions based on real life situation in order to enhance the multiplication of different Algebraic expressions.

1) The speed of a car is $(u + 5t)$ m/s. Find the distance covered by a car in " t " seconds.
2) The field is in the shape of a parallelogram whose height and base are $(x + 2)$ and $(x + 2)$ respectively. Find its area in terms of 'x'.

HOTS

Observe the following statements.

I) $x(x - 3) = 2x - 3$ II) $\underline{x}(x - 3) = x^2 - 3$

III) $x(x - 3) = x - 3x^2$ IV) $x(x - 3) = x2 - 3x$

1. Which of the following is " CORRECT " ?

A) Only I B) Only II C) Only III D) Only IV

2. From the adjacent figure the area of the shaded rectangle portion is

A) $x^2 + 5x + 8$ B) $x^2 + 3x + 15$ ( )

C) $x^2 + 8x + 15$ D) $x^2 + 3x + 8$



*****

(ii) భిన్నముల సంకలనం మరియు వ్యవకలనంలతో ఇమిడి ఉన్న నిత్యజీవిత సమస్యలను సాధించగల్గడం (Class VI)

1. **అభ్యసన ఫలితం (Learning outcome) :–** పిల్లలు భిన్నముల సంకలనం మరియు వ్యవకలనంలతో ఇమిడి ఉన్న నిత్యజీవిత సమస్యలను సాధించగలగడం.

2. **సంబంధిత భావనలు, పూర్వభావనలను గుర్తించడము (Identification of related concept and pre requisites) :–**

   ◆ **భావనలు :**

   ○ భిన్నముల సంకలనం ○ భిన్నముల వ్యవకలనం

   ◆ **పూర్వ భావనలు :**

   ○ సంఖ్యాభావన పై అవగాహన కల్గిఉండడం.

   ○ సంఖ్యల సంకలనం, వ్యవకలనం (సమూహాలలో)

   ○ వస్తువులను సమాన భాగాలుగా పంచడం, ఎన్నుకున్న భాగాన్ని గణిత రూపంలో (భిన్న రూపంలో) రాయగలగడం.

   ○ సంఖ్యల క.సా.గు. (LCM)

   ○ గుణకార భావన; భాగహార భావన

   ○ భిన్నములలో రకాలు (క్రమ భిన్నం, అపక్రమ భిన్నం, మిశ్రమ భిన్నం)పై అవగాహన కల్గించడం.

   ○ సజాతి భిన్నము, విజాతి భిన్నములపై అవగాహన కల్గి ఉండడం.

3. **బోధనాభ్యసన ప్రక్రియ (Pedagogical Process) :–** వివిధ సందర్భాలు / వ్యాసక్తుల ద్వారా సంఖ్యాభావన, సంఖ్యల సంకలనం, వ్యవకలనం, గుణకారం, భాగాహారం ప్రక్రియలకు సంబంధించిన అవగాహన పిల్లలు ఏ మేరకు కల్గి ఉన్నారో పరిశీలించడం. భిన్నాలు కూడా సంఖ్యలే అని పిల్లలకు పరిచయం చేయాలి.

   CLP (Concept Ladder Process) ద్వారా పిల్లలస్థాయిని అంచనావేసి ప్రస్తుత తరగతి అభ్యసనకు సిద్ధం చేయాలి.

   పూర్వభావనల సాధనకై కృత్యాలు : పిల్లలు భిన్నంల సంకలనం, వ్యవకలనంను అవగాహన చేసుకొనుటకు ముందుగా అవుసరమైన పూర్వభావనలు ఏ మేరకు కల్గిఉన్నారో తెలుసుకొనుటకు కింది కృత్యాలు నిర్వహించాలి.

☆ **కృత్యం – 1**

– భిన్నము యొక్క భావనను అవగాహన పరచడం.

రాముడవద్ద 15 బిస్కట్లు గలవు. వాటిని తన ముగ్గురు స్నేహితులకు సమానంగా పంచగా ఒక్కొక్కరికి ఎన్నెన్ని బిస్కట్లు వచ్చును? అది మొత్తంలో ఎంత భాగం?



= ఇందులో ఒక భాగం $\frac{5}{15}$ అనగా $\frac{1}{3}$ భాగం

3 సమాన గ్రూపులు – ఒక్కొక్కరికి 5 బిస్కెట్లు

పై విధంగా కృత్యాన్ని వివిధ సందర్భాలకు అన్వయిస్తూ మొత్తం రాశిని సమాన భాగాలుగా విభజిస్తూ (అవసరమైనన్ని) ఒక్కొక్క భాగంను భిన్న రూపంలో రాయగలిగేలా పిల్లలను ప్రోత్సహించడం. దీనిని పూర్తి తరగతిలో లేదా కృత్యాలుగా నిర్వహించవచ్చు.

☆ కృత్యం – 2 (పూర్తి తరగతి/జట్టు కృత్యం)

– సంఖ్యారేఖ పై గుర్తించడం ద్వారా భిన్నంను అవగాహన పరచడం.



పై సంఖ్యారేఖలను సమాన భాగాలుగా విభజిస్తూ మొత్తంలో ఎన్నుకున్నది ఎంతభాగమో పిల్లలకు అవగాహనపరుస్తూ భిన్న భావనను పరిచయం చేయడం.

☆ కృత్యం – 3 (పూర్తి తరగతి/జట్టు కృత్యం)

– ఒక వస్తువును సమాన భాగాలుగా విభజించి భాగాలను గుర్తించడం ద్వారా భిన్న భావనను అవగాహన పరచుకోవడం.



ప్రక్కపటంలో రంగువేసిన భాగం, రంగువేయని భాగాలను గుర్తింపచేసి భిన్న రూపంలో రాయడాన్ని / వ్యక్తపరచడాన్ని అవగాహన పరచడం.



(ప్రక్కపటంలో రంగు వేసిన, రంగు వేయబడిన భాగంను గుర్తింపచేయడం)

SCERT TELANGANA

☆ **కృత్యం – 4 (పూర్తి తరగతి/జట్టు కృత్యం)**

(i)



(ii)



పై విధంగా వివిధ సందర్భాల ద్వారా (i)లో ఇచ్చిన పటాలకు రంగు వేసిన, వేయబడని భాగాలను భిన్న రూపంలో వ్యక్తపరచండి. అవి వరుసగా

4. Procedural Knowledge :- కింది పటాలు పరిశీలించండి.

	రంగు వేసిన భాగం	వేయబడని భాగం
	$\frac{2}{4}$	$\frac{2}{4}$
	$\frac{1}{4}$	$\frac{3}{4}$
	$\frac{3}{4}$	$\frac{1}{4}$

అదే విధంగా (ii)లో ఇచ్చిన పటాలకు రంగువేసిన భాగం, రంగువేయబడని భాగాన్ని గుర్తించమనండి. వ్యక్తపరచమనండి.

తద్వారా ఆ భిన్నాలలో హారాలను పరిశీలింపజేయడం ద్వారా సజాతి భిన్నాలను అవగాహన పరచుకొనేలా ప్రోత్సహించడం. అదే విధంగా వివిధ హారాలు కలిగిన భిన్నాలను నల్లబల్లపై రాసి విజాతి భిన్నాల భావనను అవగాహన పరచుకునేలా ప్రోత్సహించండి.

☆ **కృత్యం – 5**

– క్రమ, అపక్రమ, మిశ్రమ భిన్నాలను అవగాహన చేసుకునేలా పూర్తితరగతి/జట్లలో కృత్యాలను నిర్వహించడం. ఇచ్చిన భిన్నాలకు పటరూపాలు గీయమనడం.

$\frac{3}{4}$ = 

$\frac{5}{4}$ =  = $1\frac{1}{4}$

$\frac{2}{3}$ = 

$\frac{8}{5}$ =  = $1\frac{3}{5}$

SCERT TELANGANA

⋆ కృత్యం – 6

– సమాన భిన్నములు అనే భావన అవగాహన పరచుకొనుటకు కృత్యాన్ని నిర్వహించడం.

(i) Paper folding activity



(ii) ఇచ్చిన భిన్నాలను పరిశీలింపచేయడం ద్వారా ఒక భిన్నంలోని లవం, హారంలను ఒకే సంఖ్యచే గుణించడం ద్వారా సమాన భిన్నాలు రాయగమని పిల్లలు అవగాహన చేసుకోగలగడం.

$$\rightarrow \frac{1}{2} = \frac{2}{4} = \frac{4}{8} = \frac{8}{16}$$

$$\frac{1}{2} \times \frac{1}{1} = \frac{1}{2} \times \frac{2}{2} = \frac{2}{4} \times \frac{2}{2} = \frac{4 \times 2}{8 \times 2}$$





$$\rightarrow \frac{3}{6} = \frac{3 \times 2}{6 \times 2} = \frac{3}{6} \times \frac{3}{3} = \frac{3}{6} \times \frac{4}{4}$$

$$\frac{3}{6} = \frac{6}{12} = \frac{9}{18} = \frac{12}{24}$$



ప్రక్కన చూపినట్లు కాగితాన్ని మడవడం ద్వారా $\frac{3}{6}$ నుండి $\frac{12}{24}$ అయ్యేలా మడిచి రంగువేసిన భాగాన్ని గుర్తించమనడం.

ఇప్పుడు పిల్లలను $\frac{4}{5}, \frac{6}{7}$ భిన్నాలకు సమాన భిన్నాలను రాయమనడం.

⋆ కృత్యం – 7

– సజాతి భిన్నాల సంకలనం అవగాహనకై కృత్యం.

కింది పటాలలో రంగువేసిన, వేయబడని భాగాన్ని గుర్తింపజేసి వాటి మొత్తంను ఏవిధంగా వ్యక్తపరుస్తారో ఆలోచింపజేయడం.



రంగువేసిన భాగం $\frac{3}{4}$ } వీటి మొత్తం ఎంత?

→ రంగువేయబడిన భాగం $\frac{1}{4}$ }

$$\frac{3}{4} + \frac{1}{4} = \frac{4}{4} = 1 = \frac{3+1}{4}$$

SCERT TELANGANA



→ రంగువేసిన భాగం $\frac{3}{5}$; రంగువేయబడిన భాగం $\frac{2}{5}$ — వీటి మొత్తం ఎంత? (ఒక పూర్ణవస్తువు)

$$\frac{3}{5} + \frac{2}{5} = \frac{5}{5} = \frac{3+2}{5}$$

Procedural Knowledge :-

→ కింది భిన్నాలలో ఏవి సజాతీయ భిన్నాలు?

$$\frac{4}{7}, \frac{3}{5}, \frac{2}{7}, \frac{5}{7}, \frac{7}{4}, \frac{8}{3}$$

→ $\frac{4}{7}$ మరియు $\frac{2}{7}$ ల మొత్తం ఎంత?

→ $\frac{4}{7} + \frac{2}{7}$ ను కనుగొనుటలో ఏయే ప్రక్రియలు నిర్వహించారు?

→ $\frac{2}{7}$ మరియు $\frac{4}{7}$ ల మొత్తం ఎంత? ఎలా చెప్పగలరు?

☆ కృత్యం - 8 (జట్టు కృత్యం)

- భిన్నాల సంకలనంను అవగాహన పరచుకొనుటకు

(సమూహాలుగా పిల్లలను కూర్చోబెట్టి క్రింది కృత్యంను నిర్వహించాలి)

వీలైనన్ని దీర్ఘచతురస్రాకార కార్డుబోర్డులు (జియోబోర్డు), ఒక రబ్బరు బ్యాండు పాకెట్‌లు, వివిధ రంగుల టోకెన్‌లు సిద్ధంగా ఉంచుకోవాలి. పిల్లలచే క్రింది విధంగా కృత్యాన్ని నిర్వహించాలి.

(i) $\frac{1}{2} + \frac{1}{4}$ ను కనుగొందాం.

(రంగు వేసిన భాగాలు)



దీర్ఘచతురస్ర బోర్డుపై క్రింది విదంగా $\left(\frac{1}{2}, \frac{1}{4}\right)$ రబ్బరుబ్యాండ్‌లను అమర్చాలి.

1	2
Ⓡ Ⓖ	Ⓖ
Ⓡ	
Ⓡ	
Ⓡ	

$$\frac{6 \text{ tokens}}{8} \qquad \frac{1}{2} + \frac{1}{4}$$

$$= \frac{6}{8} = \frac{3 \times 2}{4 \times 2} = \frac{3}{4}$$

1) మొత్తం ఎన్ని భాగాలుగా విభజించబడింది?

2) టోకెన్‌లను $\frac{1}{2}$ భాగంలో ఒక రంగుని

SCERT TELANGANA

=  $\frac{3}{4}$

(రంగు వేసిన భాగం)

అమర్చాలి.

3) $\frac{1}{4}$ భాగంలో మరో రంగు టోకెన్‌లు అమర్చాలి.

4) ఇపుడు మొత్తం భాగాల్లో గల టోకెన్‌ల సంఖ్య లెక్కించాలి.

5) భిన్న రూపంలో రాయండి.

(ii) $\frac{3}{4} + \frac{5}{3}$ ను కనుగొందాం.

- దీర్ఘచతురస్రాకార కార్డ్‌బోర్డ్‌ను తీసుకోండి.

- $\frac{3}{4}$ ను సూచించేందుకు అనుకూలంగా ఆ బోర్డుకు 4 భాగాలు సమానంగా ఉండేలా రబ్బర్ బ్యాండ్‌లు అమర్చండి (నిలువుగా)

- $\frac{5}{3}$ ను సూచించేందుకు అనుగుణంగా ఆ బోర్డ్‌పై 3 సమాన భాగాలుగా అడ్డంగా రబ్బర్ బ్యాండ్‌లు అమర్చండి.



- ఇపుడు బోర్డ్‌పై $\frac{3}{4}$ ను సూచించేలా (R) టోకెన్‌లు అమర్చాలి.

- ఇంకా $\frac{5}{3}$ ను సూచించడం ఇందులో సాధ్యమా?

పిల్లలతో చర్చింపజేయడానికి మీరు సహాయపడండి.

- అపుడు $\frac{5}{3}$ ను $1\frac{2}{3}$ గా మిశ్రమభిన్నంగా రాయండి.



- ఇపుడు $\frac{2}{3}$ ను సూచించు విధంగా (G) టోకెన్‌లు అమర్చండి.

- ఇపుడు టోకెన్‌లు అమర్చిన బోర్డుపై టోకెన్‌ల సంఖ్య మరియు అమర్చిన భాగం దేన్ని సూచిస్తుంది?

$$\frac{3}{4}+\frac{5}{3} = \frac{3}{4}+1\frac{2}{3} = 1+\left(\frac{3}{4}+\frac{2}{3}\right) = 1+\frac{17}{2} = 1\frac{17}{12} = \frac{29}{12}$$

SCERT TELANGANA

(iii) $\frac{1}{2} + \frac{2}{3} = ?$

దీర్ఘచతురస్రాకార కార్డ్‌బోర్డ్, రబ్బర్‌బ్యాండ్‌తో



→ $\frac{1}{2}$ → 2 సమానభాగాలు చేయడం.

$\frac{1}{2} + \frac{2}{3} = \frac{7}{6}$ → $\frac{2}{3}$ → 3 సమానభాగాలు చేయడం.



→ తర్వాత $\frac{1}{2}$ను సూచించే విధంగా (R) టోకెన్‌లు అమర్చడం. అదే విధంగా $\frac{2}{3}$ ను సూచించేదిగా (G) టోకెన్‌లు అమర్చాలి.



→ మొత్తం టోకెన్‌లు సంఖ్య = 7

→ మొత్తం $\frac{7}{6}$

ఇంకో విధంగా

$\frac{1}{2}$  $\frac{3}{6}$

$\frac{2}{3}$  $\frac{4}{6} = \frac{3}{6} + \frac{4}{6} = \frac{3+4}{6} = \frac{7}{6}$

Procedural Knowledge :-

చర్చించండి.

→ $\frac{1}{2} + \frac{2}{3}$ మొత్తం కనుగొనడానికి ఏయే పద్ధతులు ఎలా ఉపయోగపడినాయి? మీరేం గమనించారు.

→ $\frac{1}{2}, \frac{2}{3}$లను సజాతీయ భిన్నాలుగా ఎలా రాయగలం?

లేదా

భిన్నాల సమానభిన్నాలను సజాతీయ భిన్నాలుగా రాయగలరేమో ప్రయత్నించండి.

⋆ కృత్యం – 9

– సజాతీయ భిన్నాలుగా మార్చి సంకలనం చేయడం. (హారాలు సమానం చేయడం ద్వారా)

(i) $\frac{1}{2}+\frac{1}{4}$

$\frac{2}{2}\times\frac{1}{2} + \frac{1}{1}\times\frac{1}{4}$

$\frac{2}{4}+\frac{1}{4} = \frac{2+1}{4} = \frac{3}{4}$

(ii) $\frac{3}{4}+\frac{5}{3}$

$\frac{3}{3}\times\frac{3}{4} + \frac{5}{3}\times\frac{4}{4}$

$\frac{9}{12}+\frac{20}{12} = \frac{29}{12}$

(iii) $\frac{1}{2}+\frac{2}{3}$

$\frac{3}{3}\times\frac{1}{2} + \frac{2}{3}\times\frac{2}{2}$

$\frac{3}{6}+\frac{4}{6} = \frac{3+4}{6} = \frac{7}{6}$

పై విధంగా హారాలను సమానం చేసి సజాతి భిన్నాలుగా మార్చి సంకలనం చేయడంను పిల్లలలో ప్రోత్సహించాలి.

⋆ కృత్యం – 10

$\frac{3}{4} + \frac{1}{8} = ?$

I Method :



$\frac{6}{8}+\frac{1}{8}=\frac{7}{8}$

II Method : హారాలు సమానం చేయడం ద్వారా

$\frac{3}{4}+\frac{1}{8}$

$\frac{2\times 3}{2\times 4} + \frac{1}{8}\times\frac{1}{1}$

$= \frac{6}{8}+\frac{1}{8} = \frac{6+1}{8} = \frac{7}{8}$

III Method : by using rectangular card-board దీర్ఘచతురస్ర కార్డుబోర్డు ద్వారా



$$= \frac{28}{32} = \frac{4\times7}{4\times8}$$

$$= \frac{7}{8}$$

IV Method : $\frac{3}{4} + \frac{1}{8}$

హారాలు సమానం చేయడం ద్వారా సజాతీయ భిన్నాలుగా మార్చడం

$$\frac{3}{4} + \frac{1}{8}$$

$4 = 1 \times 4$ $\qquad$ $8 = 1 \times 8$

$4 = 1 \times 2 \times 2$ $\qquad$ $= 1 \times 2 \times 4$

$8 = 1 \times 2 \times 2 \times 2$

$$= \frac{2\times3+1\times1}{8} = \frac{6+1}{8} = \frac{7}{8}$$

క.సా.గు. $\quad 4 = 1 \times 2 \times 2$

$8 = 1 \times 2 \times 2 \times 2$

క.సా.గు. $2 \times 2 \times 2 = 8$

☆ కృత్యం – 11

హారాల క.సా.గు.ను ఉపయోగించి సంకలనం చేయడం.

(i) $\frac{1}{2} + \frac{1}{4}$

$$= \frac{2\times1+1\times1}{4} = \frac{2+1}{4} = \frac{3}{4}$$

$4 = 1 \times 4$

$4 = 1 \times 2 \times 2$

$2 = 1 \times 2$

హారాల క.సా.గు. $= 2 \times 2 = 4$

(ii) $\frac{3}{4} + \frac{5}{3}$

$$= \frac{3\times3+5\times4}{12} = \frac{9+20}{12} = \frac{29}{12}$$

$4 = 1 \times 4$

$3 = 1 \times 3$

హారాల క.సా.గు. $= 1 \times 4 \times 3 = 12$

(iii) $\frac{13}{18} + \frac{11}{20}$

$$= \frac{10\times13+9\times11}{180}$$

$$= \frac{130+99}{180} = \frac{229}{180}$$

హారాల క.సా.గు.

$18 = 1 \times 18$ $\qquad$ $20 = 1 \times 20$

$18 = 1 \times 2 \times 9$ $\qquad$ $20 = 1 \times 2 \times 10$

$18 = 1 \times 2 \times 3 \times 3$ $\qquad$ $20 = 1 \times 2 \times 2 \times 5$

$\therefore 18 = 1 \times 2 \times 3 \times 3$

$20 = 1 \times 2 \times 2 \times 5$

క.సా.గు. $= 2 \times 3 \times 2 \times 3 \times 5 = 180$

SCERT TELANGANA

అభ్యాసం - ప్రతిస్పందన

(1) $\frac{1}{4}+\frac{1}{3} = ?$

(2) $\frac{3}{8}+\frac{1}{4} = ?$

(3) లత తను పాఠశాలకు వెళ్ళాలంటే ఒక కిలోమీటర్‌లో $\frac{5}{8}$ భాగం, అదే విధంగా రాజు తను పాఠశాలకు వెళ్ళాలంటే ఒక కిలోమీటర్‌లో $\frac{7}{8}$ భాగం నడవవలసి వస్తుంది. అయితే ఇద్దరు కలిపి మొత్తం ఎంత దూరం నడవాలి?

⋆ కృత్యం - 12

భిన్నముల వ్యవకలనం భావనను పిల్లలు ఇపుడు సులభంగా అవగాహన పరచగలరు.

ఇచ్చిన భిన్నాలు సజాతీయ భిన్నాలు అయినపుడు

$$\frac{3}{4}-\frac{1}{4}$$

$$= \frac{3-1}{4} = \frac{2}{4}$$



$$\Rightarrow \frac{3}{4}-\frac{1}{4} = \frac{1}{2}$$

దీర్ఘచతురస్రాకార కార్డుబోర్డుపై $\frac{3}{4}-\frac{1}{4}$ ను సాధించడం.

$$\frac{3}{4}-\frac{1}{4} = \frac{2}{4} = \frac{1}{2}$$



$$\frac{8}{16} = \frac{1}{2}$$

SCERT TELANGANA

⋆ కృత్యం – 13

విజాతీయ భిన్నాల వ్యవకలనం – సమానహారాలుగా మార్చడం ద్వారా

$$\frac{4}{5} - \frac{3}{4}$$

$$\frac{4}{4} \times \frac{4}{5} - \frac{3}{4} \times \frac{5}{5}$$

$$\frac{16}{20} - \frac{14}{20}$$

$$= \frac{16-15}{20} = \frac{1}{20}$$

⋆ కృత్యం – 14

దీర్ఘచతురస్ర కార్డుబోర్డు ద్వారా

$$\frac{4}{5} - \frac{3}{4}$$

$$\frac{4}{5} - \frac{3}{4} = \frac{1}{20}$$



⋆ కృత్యం – 15

క.సా.గు. ఉపయోగించి భిన్నాల వ్యవకలనం చేయడం.

$$\frac{4}{5} - \frac{3}{4}$$

$$= \frac{4 \times 4 - 5 \times 3}{20}$$

$$= \frac{16 - 15}{20} = \frac{1}{20}$$

$5 = 1 \times 5$

$4 = 1 \times 4$

5, 4 క.సా.గు. $1 \times 4 \times 5 = 20$

SCERT TELANGANA

స్వీయ అంచనా :

1. ఇచ్చిన భిన్నాలకు సమాన భిన్నాలు రాయగలను	అవును ◯ కాదు ◯
2. ఇచ్చిన భిన్నాల సంకలనం చేసి చూడగలను.	అవును ◯ కాదు ◯
3. ఇచ్చిన భిన్నాల వ్యవకలనం చేయగలను.	అవును ◯ కాదు ◯
4. భిన్నాల సంకలనం, వ్యవకలన భావనలను నిజజీవితంలో ఉపయోగించగలను.	అవును ◯ కాదు ◯

అభ్యాసం – ప్రతిస్పందన

(1) $\frac{3}{7}-\frac{2}{5} = ?$ (2) $\frac{6}{5}-\frac{5}{2} = ?$

సమస్య 1 : రామయ్య తన వద్ద గల $\frac{3}{5}$ వంతు మామిడిపండ్ల నుండి $\frac{1}{2}$ వంతు మామిడి పండ్లను తన కుమార్తెకు ఇవ్వగా మిగిలిన పండ్లను కుమారునికి ఇచ్చినాడు. అయితే కుమారునికి ఇచ్చిన మామిడిపండ్ల భాగం ఎంత?

సమస్య 2 : శ్రీధర్ ఒక పుస్తకంలో మొదటిరోజు $\frac{1}{5}$ వంతు, 2వ రోజు $\frac{2}{3}$ వంతు చదివినాడు. అయితే రెండు రోజులు అతను పుస్తకంలో చదివిన భాగం ఎంత? మిగిలిన భాగం ఎంత?

Extended Activitiy :

భిన్నాల సంకలనం, వ్యవకలనంనకు సంబంధించి పిల్లలకు వివిధ రకాల సంబంధాలను / అమరికలను ఇచ్చి దానినుండి బీజీయ సమాసాలకు సంబంధించిన సమస్యలను సాధించుటకై వినియోగించుకునే సామర్థ్యం పెంపొందించడం.

(1) $\frac{7}{5}-\frac{3}{5}=\frac{\boxed{4}}{5}$ (2) $\frac{7}{3}-\frac{\square}{3}=\frac{5}{3}$ (3) $\frac{17}{9}-\frac{8}{9}=\frac{9}{\square}$

(4) $\frac{2}{5}-\frac{2}{3} = \frac{3}{3}\times\frac{2}{5}-\frac{2}{3}\times\frac{5}{5} = \frac{6}{15}-\frac{10}{15} = \frac{\square}{15}$

(5) $\frac{x}{8}+\frac{3}{8} = \frac{12}{8}$

(6) $\frac{2x-3}{5} = \frac{2x}{5}-\frac{3}{5} = \frac{7}{5}$

SCERT TELANGANA

(iii) భిన్నముల గుణకారము మరియు భాగహారములో ఇమిడివున్న నిత్యజీవిత సమస్యలను సాధించడం (Class VII)

1. **అభ్యసన ఫలితం :** పిల్లలు భిన్నముల గుణకారము మరియు భాగహారములో ఇమిడివున్న నిత్యజీవిత సమస్యలను సాధించడం.
2. **సంబంధిత భావనలు, పూర్వభావనలను గుర్తించుట :**
   - **భావనలు :**
     - భిన్నముల గుణకారం
     - భిన్నముల భాగహారం
   - **పూర్వ భావనలు :**
     - క్రమ భిన్నం, అపక్రమ భిన్నం, మిశ్రమ భిన్నాలపై అవగాహన కల్గి ఉండటం.
     - సజాతి భిన్నాలు, విజాతి భాన్నాలపై అవగాహన కల్గి ఉండటం.
     - భిన్నాల సంకలనంపై అవగాహన కల్గి ఉండటం.
3. **బోధనాభ్యసన ప్రక్రియ :** వివిధ ప్రశ్నల ద్వారా విద్యార్థుల పూర్వ భావనలకు సంబంధించిన అవగహనను పరిశీలించడం.
   - విద్యార్థులను బృందాలుగా విభజించాలి.
   - విద్యార్థులకు షేడింగ్ చేయడానికి రంగు పెన్సిళ్ళు ఇవ్వాలి.
   - చర్చించవలసిన అంశాలను నల్లబల్లపై రాయాలి.

☆ **బృంద కృత్యం-1 :** పూర్ణాంకమును భిన్నంచే గుణించుట.

$$3 \times \frac{1}{2} = ?$$

చర్చించవలసిన అంశాలు :

$\frac{1}{2}$ ను పటరూపంలో ఎలా సూచిస్తావు?
$3 \times \frac{1}{2}$ అంటే అర్థం ఏమిటి?

$3 \times \frac{1}{2}$ ను పటరూపంలో ఎలా సూచిస్తావు?

ఈ పటం దేనిని సూచిస్తుంది? 

మూడవ మరియు నాల్గవ ప్రశ్నలోని పటముల మధ్య ఏదైనా సంబంధం ఉందా?

$\frac{1}{2}$ 

$$\frac{3}{2} = 3 \times \frac{1}{2}$$

$$= \frac{1}{2} \qquad + \qquad \frac{1}{2} \qquad + \qquad \frac{1}{2}$$



= 

$$3 \times \frac{1}{2} = \frac{3}{1} \times \frac{1}{2} = \frac{3 \times 1}{1 \times 2} = \frac{3}{2}$$

☆ **బృంద కృత్యం-2 :** భిన్నంను భిన్నంచే గుణించుట.

రమ వద్ద ఉన్న పూలలో సగం చామంతులు మరియు మిగిలిన సగం గులాబీలు. గులాబీలలో పావు భాగం తన మిత్రురాలు గీతకు ఇచ్చినది. అయిన తన వద్ద ఉన్న పూలలో ఎంత భాగం గీతకు ఇచ్చిందో చెప్పగలరా?

చర్చించవలసిన అంశాలు :

పై పద సమస్యలోని గులాబీల భాగాన్ని సూచించు భిన్నము ఏది?

గులాబీలలో గీతకు ఇచ్చిన భాగాన్ని సూచించు భిన్నము ఏది?

పై పద సమస్య సాధనకు భిన్నాలలో ఏ పరిక్రియను ఉపయోగిస్తారు? ఎందుకు?

గీతకు వచ్చిన పూలు, మొత్తము పూలలో ఎంత భాగము ?

గీతకు వచ్చిన పూలు గులాబీలలో పావు భాగం అనగా గులాబీలలో $\frac{1}{4}$ వ వంతు

కానీ గులాబీలు మొత్తము పూలలో సగభాగం అనగా మొత్తం పూలలో $\frac{1}{2}$ వ వంతు.

SCERT TELANGANA

అనగా గీతకు వచ్చిన పూలు, మొత్తం పూలలో సగంలో పావుభాగం

అంటే గీతకు వచ్చిన పూలు $\frac{1}{2}$లో $\frac{1}{4}$వ వంతు.

అనగా ఇది $\frac{1}{4}\times\frac{1}{2}=\frac{1}{8}$.

పై సమస్యను మోడలింగ్ ద్వారా కింది విధంగా సాధించవచ్చు.



ఈ పటాలను ఒకదానిపై ఒకటి ఆచ్ఛాదించగా



ఈ పటంలో  షేడ్ చేయబడిన భాగాన్ని సూచించే భిన్నం ఏది ?

అది $\frac{1}{8}$ అనగా $\frac{1}{4}\times\frac{1}{2}=\frac{1\times 1}{4\times 2}=\frac{1}{8}$

దీనికి మరొక విధంగా ఇలా యోచించవచ్చును.

మొత్తం పూలలో సగం గులాబీలు.



గీతకు వ్చన పూలు గులాబీలలో పావుభాగం అనగా $\frac{1}{2}$ లో $\frac{1}{4}$వ వంతు.



అనగా $\frac{1}{4}\times\frac{1}{2}=\frac{1\times 1}{4\times 2}=\frac{1}{8}$

SCERT TELANGANA

☆ **బృంద కృత్యం-3 :** పూర్ణాంకం, భిన్నముల గుణకారమునకు సంబంధించిన పదసమస్య సాధించుట.

ఒక దీర్ఘచతురస్రం వెడల్పు $\frac{1}{4}$ మీ. దాని పొడవు, వెడల్పునకు 6 రెట్లు అయిన దాని వైశాల్యము ఎంత?

చర్చించవలసిన అంశాలు :

పై పద సమస్యలో దీర్ఘచతురస్రం వెడల్పు ఎంత?
పొడవు, వెడల్పునకు ఎన్ని రెట్లు?
పొడవును సూచించు భిన్నము ఏది?
పై పద సమస్య సాధనకు భిన్నాలలో ఏ పరిక్రియను ఉపయోగిస్తారు? ఎందుకు ?

దీర్ఘచతురస్రం వెడల్పు = $\frac{1}{4}$ మీ.

దీర్ఘచతురస్రం పొడవు వెడల్పునకు 6 రెట్లు అనగా

దీర్ఘచతురస్ర పొడవు = 6 × వెడల్పు

$$= 6 \times \frac{1}{4} = \frac{6 \times 1}{1 \times 4} = \frac{6}{4} = \frac{3}{2}$$

దీర్ఘచతురస్ర వైశాల్యం = పొడవు × వెడల్పు

$$= \frac{3}{2} \times \frac{1}{4}$$

అనగా ఇది $\frac{1}{4}$లో $\frac{3}{2}$వ వంతు.



దీనిలో $\frac{3}{2}$వ వంతు అనగా $\frac{2+1}{2} = \frac{2}{2} + \frac{1}{2}$





SCERT TELANGANA

కావున $\frac{1}{4}$ లో $\frac{3}{2}$ వంతు అనగా $\frac{3}{8}$

ఎందుకనగా $\frac{1}{4} \times \frac{3}{2} \;=\; \frac{3}{2} = \frac{1 \times 3}{4 \times 2} = \frac{3}{8}$

☆ **బృంద కృత్యం–4 :** పూర్ణాంకంను భిన్నముతో భాగించుట.

$3 \div \frac{3}{4} = ?$

చర్చించవలసిన అంశాలు :

3 నుండి $\frac{3}{4}$ ను ఎన్నిసార్లు తీసివేస్తే వస్తుంది?

3 లో ఎన్ని $\frac{3}{4}$ లు ఉంటాయి?

$3 \div \frac{3}{4}$ అంటే అర్థం ఏమిటి?

$\frac{3}{4}$ గుణకార విలోమం ఎంత?

మొదటి సంఖ్య 3 కనుక 3 సర్వ సమాన దీర్ఘచతురస్రాలను తీసుకొందాం.

ఈ మూడు వస్తువులలో ఎన్ని $\frac{3}{4}$ భాగాలు ఉంటాయో తెలుసుకోవాలి కనుక ప్రతీ వస్తువును 4 భాగాలు చేసి వాటిలో మూడు భాగాలు తీసుకొందాము.



SCERT TELANGANA

కావున 3 వస్తువులలో $\frac{3}{4}$ భాగాలు 4 సార్లు ఉన్నాయి. $3 \div \frac{3}{4} = 4$

$\frac{3}{4}$ గుణకార విలోమం $\frac{4}{3}$ $\qquad 3 \div \frac{3}{4} = 3 \times \frac{4}{3}$

$$\frac{3}{1} \times \frac{4}{3} = \frac{3 \times 4}{1 \times 3} = \frac{12}{3} = 4$$

☆ **బృంద కృత్యం-5 :** భిన్నమును భిన్నంతో భాగించుట.

రామయ్య తన ఆస్తిలో కూతుర్లకు ఒక్కొక్కరికి పావు భాగం చొప్పున సమానంగా పంచితే ఇంకను సగం ఆస్థి మిగిలినది. అయిన ఆయనకు కూతుర్లు ఎందరు?

చర్చించవలసిన అంశాలు :

రామయ్య తన ఆస్తిలో ఎంత భాగాన్ని పంచాడు?
ఒక్కొక్క కూతురికి ఇచ్చిన భాగము ఎంత?
పై పద సమస్య సాధనకు ఏ పరిక్రియను ఉపయోగించాలి? ఎందుకు?
రామయ్య కూతుర్లు ఎంతమంది?
రామయ్య కూతుర్లకు ఆస్తి పంచడాన్ని నీవు ఎలా సమర్థిస్తావు?

రామయ్య తన ఆస్తిలో సగ భాగాన్ని పంచాడు.



ఒక్కొక్క కూతురికి పంచినది పావు భాగం.





ఈ రెండింటిని పోల్చగా $\frac{1}{2}$లో పావు భాగాలు రెండు ఉన్నాయి అని గమనించవచ్చును.

కనుక రామయ్య కూతుర్లు ఇద్దరు. $\frac{1}{2} \div \frac{1}{4} = 2$ కాని $\frac{1}{4}$ గుణకార విలోమం $\frac{4}{1}$

$$\boxed{\frac{1}{2} \div \frac{1}{4} = \frac{1}{2} \times \frac{4}{1}} \qquad = \frac{1 \times 4}{2 \times 1} = \frac{4}{2} = 2$$

SCERT TELANGANA

☆ **బృంద కృత్యం-6 :** భిన్నమును భిన్నంతో భాగించుటకు సంబంధించిన పదసమస్యను సాధించుట.

సీత తన వద్దగల చాక్లెట్లలో ముప్పావు భాగాన్ని తన స్నేహితులకు ఒక్కొక్కరికి $\frac{1}{8}$ వ భాగం చొప్పున సమానంగా పంచితే ఆమె ఎంతమంది స్నేహితులకు చాక్లెట్లు పంచింది?

చర్చించవలసిన అంశాలు :

సీత తన వద్దగల చాక్లెట్లలో ఎంత భాగాన్ని తన స్నేహితులకు పంచింది?
ముప్పావు భాగాన్ని భిన్న రూపంలో ఎలా సూచిస్తాము?
ఒక్కొక్క స్నేహితురాలికి ఇచ్చిన చాక్లెట్ల భాగాన్ని పట రూపంలో ఎలా సూచిస్తావు?
పై పద సమస్య సాధనకు ఏ పరిక్రియను ఉపయోగించాలి? ఎందుకు?
సీత ఎంతమంది స్నేహితులకు చాక్లెట్లు పంచింది?

సీత తన వద్ద గల చాక్లెట్లలో ముప్పావు భాగం అనగా $\frac{3}{4}$ వ వంతు స్నేహితులకు పంచింది.

దీనికి పట రూపంలో ఇలా సూచించవచ్చును.



ఒక్కొక్క స్నేహితురాలికి ఇచ్చిన చాక్లెట్లు $\frac{1}{8}$ వ భాగము.



ఈ రెండింటిని పోల్చగా $\frac{3}{4}$ లో $\frac{1}{8}$ వ భాగాలు ఆరు ఉన్నాయి అవి గమనించవచ్చును.

కనుక సీత చాక్లెట్లు పంచిన స్నేహితులు ఆరుగురు. $\frac{3}{4} \div \frac{1}{8} = 6$

కాని $\frac{1}{8}$ గుణకార విలోమం $\frac{8}{1}$

$$\boxed{\frac{3}{4} \div \frac{1}{8} = \frac{3}{4} \times \frac{8}{1}} \quad = \frac{3 \times 8}{4 \times 1} = \frac{24}{4} = 6$$

SCERT TELANGANA

స్వీయ అంచనా

ప్రాతిపదిక	చాలా బాగా అర్థమైంది	బాగా అర్థమైంది	అర్థమైంది	కొంచెము మాత్రమే అర్థమైంది	అర్థము కాలేదు
భిన్నాల గుణకారము					
భిన్నాల భాగహారము					

కొనసాగింపు కృత్యము :

ప్రశ్నలు

1. నా వద్దనున్న సొమ్ములో మూడవ వంతు బస్సులో పోగొట్టుకొన్నాను. మిగిలిన దానిలో $\frac{2}{3}$వ వంతు సంతలో ఖర్చుపెట్టగా, ఇంకా నా వద్ద 6 రూపాయలు మిగిలాయి. అయిన ప్రారంభంలో నా వద్ద నున్న సొమ్ము ఎంత?

2. ఒక వృత్తంలో సగంలో $\frac{2}{3}$వ వంతును షేడ్ చేయండి.

3. రమ 1 గంటలో ఒక పుస్తకంలో $\frac{1}{3}$వ భాగాన్ని చదవలగలదు అయిన $2\frac{1}{5}$ గంటలలో ఆ పుస్తకంలో ఎంత భాగం చదవలగలదు?

4. రమ్య ఒక వరుసలో 4 మొక్కలు పాతినది. రెండు వరుస మొక్కల మధ్య దూరం $\frac{3}{4}$ మీటర్లు అయిన మొదటి మరియు చివరి మొక్కల మధ్య దూరం ఎంత?

5. సమ వేగంతో ప్రయాణిస్తున్న ఒక వ్యక్తికి 45 కిలోమీటర్లు దూరం ప్రయాణానికి $\frac{3}{4}$ గంటల కాలం పడుతుంది అయిన 15 కిలోమీటర్లు దూరం ప్రయాణానికి ఎంత కాలం పడుతుంది?

SCERT TELANGANA

(iv) Finding the probability of an event in an experiment - Class IX & X

1. **Learning outcome :** Children are able to find the probability of an event in a Random experiment.
2. **Identification of related concepts and pre-concepts :**
   * Finding the probability of an event.
   * **Pre-concepts :**
     * Random experiment.
     * Sample space.
     * Simple events and compound events.
     * Equally likely events.
     * Impossible event and certain event.
     * Complimentary events.
     * Mutually exclusive events.
     * Equally likely.
3. **Pedagogical process for conceptual understanding :**
   * Teacher may divide the class into four or five groups.
   * Student understand the process to find probability of events in various Random experiments.

Group Activity :- 1 When two dice are rolled then

(i) Find the total number of outcomes.

(ii) Find the number of favourables cases of getting a doublet.

(iii) Find the ratio of favourable cases to total number of cases.

Group Activity :- 2 When three coins are tossed simultaneously

(i) Find the total number of outcomes.

(ii) Find the number of favourable cases of getting atleast two heads.

(iii) Find the ratio of favourable cases to total number of cases.

* What do we call this ratio ?
* After discussion with all the groups the teacher defines the term probability.

4. **Material required :**

(i)	Dice
(ii)	Coins

5. **Possible evidences :**
   * Students would be able to find the probability of an event which was asked in the problem.
   * They would be able to find number of favourable outcomes, total number of outcomes and the ratio of favourable outcomes to total number of outcomes.

SCERT TELANGANA

6. **Self Assessment**

Rubrics :-

Criteria	Excellent	Average	Minimal	Needs to improve
Preconcepts of probability				
Solving the problems on Dice and Coins				

7. **Review :-** Students assess their work based on Rubrics.

8. **Extended activity :** Students are given 2 or 3 questions based on pack of cards and calenders.

Q.1. What is the probability of getting 53 Sundays in a non-leap year?

Q.2 When a card is selected from a pack of cards. Find the probability of getting a court card?

(v) Able to solve 'Riders' applying the concepts related to Similar Triangles - conditions for similarity - Class VIII

1. **Learning outcome :**"The pupil is able to solve 'Riders' applying the concepts related to Similar Triangles" - conditions for similarity.

2. **The learning outcomes cover the following concepts :**

   * Conditions for similarity
     * SAS
     * SSS
     * AAA $\rightarrow$ AA

Concept : 'AA' Similarity - Application to rider.

Premise :- The pupil already knows / understood the terms related to similarity and congruency such as congruence, similarity, corresponding sides and angles etc.

Group Activity :- 1 To Test Previous Knowledge.

Depending on learning styles :

a) Teacher divides the class into groups (say 5) and distributes few card board / paper - pieces cut in triangular shapes and asks them to prepare triangles similar to them and verify similarity property in each pair and classify them.

– In particular 'AA' similarity is demonstrated by students.

SCERT TELANGANA

b) Teacher gives few triangles with dimensions (length of sides, angles) and students are asked to pair up similar triangles and classify them on what conditions they are congruent.

– In particular list out those conforming to 'AA' similarity conditions.

c) Students in group collect the given items and discuss and note down their observation in a note book. (shape, length, angle etc.)

d) Teacher supervises the student's discussion providing support wherever necessary, encourages peer teaching.

e) One of the group members present in the class.

Inference :- The child is able to relate the knowledge of similarities in the real life situation.

Group Activity :- 2 Whole class room activity.

Teacher elicits the template / steps followed in solving a rider and writes it on the blackboard.

- Statement
- Rough diagram
- Given
- Required to prove
- Construction (optional)
- Proof

Statement	Reason
1. 2.	

- Conclusion

Activity :- 3 Individual (Practice - FA)

Teacher gives a problem and students solve. Using the principles/ concepts learnt.

Example : ABCD is a trapezium in which AB | | DC and its diagonals intersect each other at point 'O'. Show that $\frac{AO}{BO} = \frac{CO}{DO}$.

Pupil solves the problem through self inquiry and records the observation according to the steps.

Self Assessment : Student prepares by himself / herself or with teacher's help a rubric for this and teacher can use the same for evaluation / assessment.

SCERT TELANGANA

Has the student :

a. Written/copied the statement correctly.



Indicates	Starter	Follower	Performer
a	✓	✓	✓
b		✓	✓
c		✓	✓
d	✓	✓	✓
e			✓
f			✓
g			✓
h			✓

b. Identified what is given.

c. Identified what is to be proved.

d. Identified the parts / components.

e. Selects correct parts.

f. Cited correct reasons to explain.

g. Linked the statements and reasons correctly.

h. Concluded the proof / problem.

Review :
- Students assess their work based on the Rubrics.
- Students are given practice based on the areas which need improvement.

REMEDIATION

- Teacher summarizes the areas for remediation.
- Lists them in a logical order.

STARTER	FOLLOWER
Teacher provides exercises for practice from step 1 (of Rubric) onwards with simultaneous assessment and review; one after the other.	– Teacher asks student to list out the length, angles, etc. that are given in the problem. – Help to draw figure from information. – Relate the identified list to what is to be proved. (by probing questions) – Elicit the reasons to substantiate them (by probing questions)

Practice : Exercises containing one aspect / step at a time (or more as required depending on student's ability and learning styles) for practice with simultaneous review is provided to ensure learning.

Evaluation :- Similar problems are given for students to solve and to be assesed.

SCERT TELANGANA

(vi) త్రిభుజ వైశాల్యాన్ని లెక్కించగల్గడం (Class X)

1. అభ్యసన ఫలితం (Learning outcome) :- విద్యార్థులు త్రిభుజ వైశాల్యములను గణించగలరు.

2. పూర్వ భావనలు (Prerequistics) :-

- నిరూపకాక్షాలు
- నిరూపక తలం
- బిందు స్థాపన
- త్రిభుజ వైశాల్యం
- ట్రెపీజియం
- ట్రెపీజీయ వైశాల్యం
- పరమమూల్యం

3. బోధనాభ్యసన ప్రక్రియ (Pedagogical Process) :- విద్యార్థులకు నిరూపక జ్యామితిలోని త్రిభుజ వైశాల్యంను గణించుటకు అవసరమైన పూర్వభావనలను, తరగతి గదిలో సన్నివేశంలను ఏర్పాటుచేసి పూర్వభావనలపై అవగాహనా కల్పించవలెను. అదే విధంగా, విద్యార్థులలో గల పూర్వభావనలపై మదింపు చేయవలెను.

(i) భావనల అవగాహన (Conceptual understanding)

☆ కృత్యం - 1

ఈ క్రింది పటంలను పరిశీలించండి. వాటి వైశాల్యంలను తెల్పండి.



పటం - (1)



పటం - (2)



పటం - (3)

విద్యార్థులను గ్రూపులుగా విభజించి, ప్రక్క పటంల ఆధారంగా ఈ క్రింది ప్రశ్నల ద్వారా వివిధ రకాల త్రిభుజ వైశాల్యములను గణింపచేయవలెను.

- త్రిభుజ వైశాల్యంను కనుగొనుటకు సూత్రంను తెల్పండి. $\left(A = \frac{1}{2}bh\right)$
- పటం (1) యొక్క వైశాల్యంను గణించండి. (15 చ.సెం.మీ.)
- పటం (2) యొక్క వైశాల్యంను గణించండి. (30 చ.సెం.మీ.)
- పటం (3) యొక్క వైశాల్యం గణించండి. (24 చ.సెం.మీ.)
- పటం (3) గూర్చి మీరు చెప్పగలరు? (లంబకోణ త్రిభుజం)

⋆ కృత్యం - 2

జట్టు కృత్యం (Group activity) :

విద్యార్థులను సమూహంలుగా విభజించి, ఒకొక్క సమూహంనకు గ్రాఫ్ / గ్రిడ్ కాగితంలను ఇచ్చి, వారిని నిరూపాకాక్షాలను గీసి, క్రింది బిందువులను వారి, గ్రాఫ్/గ్రిడ్ పేపర్లపై గుర్తింపచేయవలెను. తర్వాత వారిని తరగతి గదిలో చార్టుల పై ప్రదర్శింప చేయవలెను. తరగతి గదిలో పూర్తిగా విద్యార్థులచే చర్చింప చేస్తూ నిరూపకతలంలోని బిందుస్థాపన పై గల అవగాహనను పెంపొందించవలెను. అదే విధంగా పూర్వభావనలను మదింపు చేయవలెను.

ఉదా:- (2, 3), (−3, 4), (−4, −5), (4, −3), (5, 0), (0, 7), (−4, 0), (0, −6)

చర్చించవలసిన అంశాలు (Suggested questions) :

● మొదటి పాదంలో ఉన్న బిందువును గుర్తించండి.	జ:	(2, 3)
● రెండవ పాదంలో ఉన్న బిందువును గుర్తించండి.	జ:	(−3, 4)
● మూడవ పాదంలో ఉన్న బిందువును గుర్తించండి.	జ.	(−4, −5)
● నాలుగవ పాదంలో ఉన్న బిందువును గుర్తించండి.	జ.	(4, −3)
● X − అక్షం పై గల బిందువును గుర్తించండి.	జ.	(5, 0)
● Y − అక్షం పై గల బిందువును గుర్తించండి.	జ.	(0,7)

SCERT TELANGANA

⭐ కృత్యం – 3

విద్యార్థులకు గ్రూప్‌లుగా విభజింపచేసి, ఈ క్రింది చార్టులలోని పటములను వారిచే గమనింపచేస్తూ, వివిధ రకాల లంబకోణ త్రిభుజముల యొక్క వైశాల్యాలు గణింపచేయవలెను. (గ్రాప్ పేపర్లను ఉపయోగించి)



పటం (i)



పటం (ii)



పటం (iii)



పటం (iv)

బోధనాసామాగ్రి

1) చార్టులు
2) గ్రాఫ్ పేపర్లు

- విద్యార్థులు నిరూపకతలంలో గీయగల్గిన వేరు వేరు ఆకారములు కలిగిన లంబకోణ త్రిభుజవైశాల్యంలను గణించగల్గుతారు.

SCERT TELANGANA

- నిరూపక తలంలో A, B మరియు Cల శీర్షంలు ఇచ్చినప్పుడు Δ ABC యొక్క వైశాల్యం కనుగొనగలరా? ఆలోచించండి. (హెరాన్ పద్ధతి)

పై సమస్యలను విద్యార్థులు తరగతి గదిలో వ్యక్తిగతంగా సాధిస్తారు. పూర్తి తరగతిలో విద్యార్థులతో చర్చింపచేయడం. వారి ద్వారా కొన్ని పరిశీలనలను గుర్తింపచేయుట.

పిల్లలతో చార్టుపై గాని లేదా నల్లబల్లపై గాని క్రింది విధమైన పటంను గీసి, తగురీతిలో ప్రశ్నల ద్వారా A, B మరియు C శీర్షంలు ఇచ్చినప్పుడు ఏదేని ΔABC యొక్క వైశాల్యంను గణించుటకు ఉపయోగపడే సూత్రంను ఉత్పాదించుట.

ఏదేని త్రిభుజం ABCలో A $(x_1\ y_1)$ మరియు B(x_2, y_2) అనుకొనుము.



X– అక్షంపైకి A, B మరియు Cల నుండి AP, BQ మరియు CR లంబంలను గీయండి.

- పటంలో సూచించబడిన ట్రెపీజియంలకు గుర్తించండి. ABQP, APRC మరియు BQRC లు.

పై పటంలో PQ, QR మరియు QR విలువలను A, B మరియు Cల యొక్క X – నిరూపకంలో తెల్పండి.

PQ = $x_1 - x_2$, QR = $x_3 - x_1$ మరియు PR = $x_3 - x_1$ లు.

- హెరాన్ పద్ధతితో పాటు మరి ఏదయిన ప్రత్నామాయ పద్ధతిని సూచించ గలరా?

- ABQP ట్రెపీజియం వైశాల్యం ఎంత? $\frac{1}{2}(\text{BQ} + \text{AP})\text{PQ}$

- ACRP ట్రెపీజియం వైశాల్యం ఎంత? $\frac{1}{2}(\text{AP} + \text{CR})\ \text{PR}$

- BQRC ట్రెపీజియం వైశాల్యం ఎంత? $\frac{1}{2}(\text{BQ} + \text{CR})\ \text{QR}$

SCERT TELANGANA

- Δ ABC వైశాల్యంను ABQP ట్రెపీజియం, ACRP ట్రెపీజియం మరియు BQRC ట్రెపీజియం వైశాల్యములలో ఏ విధంగా రాయగలము?

$\rightarrow$ Δ ABC వై = ABQP ట్రెపీజియం వై + ACRP ట్రెపీజియం వై – BQRC ట్రెపీజియం వై

$$= \frac{1}{2}(BQ + AP)\,PQ + \frac{1}{2}(AP + CR)\,PR - \frac{1}{2}(BQ + CR)\,QR$$

$$= \frac{1}{2}\left[(y_2 + y_1)(x_1 - x_2) + (y_1 + y_3)(x_3 - x_1) - (y_2 + y_3)(x_3 - x_2)\right]$$

$$= \frac{1}{2}\left[x_1(y_2 + y_1 - y_1 - y_3) + x_2\,(y_2 + y_3 - y_2 - y_1) + x_3(y_1 + y_3 - y_2 - y_3)\right]$$

$$= \frac{1}{2}\left|x_1\,(y_1 - y_2) + x_2\,(y_3 - y_1) + x_3\,(y_1 - y_2)\right| \rightarrow (1)$$

Δ ABC వైశాల్యంను విద్యార్థులచే నల్లబల్లపై సూక్ష్మీకరింప చేసి, త్రిభుజ వైశాల్యం ఎల్లప్పుడు ధనాత్మకం అనే భావన కూడ కల్పించవలెను, అవసరం అయితే విద్యార్థులకు $\lvert x \rvert = x\ ;\ x \geq 0$ $= -x\ ;\ x < 0$ భావన కూడ కల్పించవలసిన అవసరం ఉంటుంది.

పై సూత్రంను ఉత్పాదించిన తర్వాత విద్యార్థులచే వ్యక్తిగతంగా కొన్ని సమస్యలను సాధింప చేయవలెను.

- (5, 2), (3, –5) మరియు (–5, –1) అనే బిందువులచే ఏర్పడే త్రిభుజ వైశాల్యంను గణించండి.
- (2, 0), (1, 2) మరియు (1, 6) అనే బిందువులచే ఏర్పడే త్రిభుజ వైశాల్యంను కనుగొనండి. మీ పరిశీలనలను తెల్పండి.

4. స్వీయ మూల్యాంకనం :

అంశం	చాలా బాగుంది	బాగుంది	ఫరవాలేదు	మెరుగుదల అవసరం
ప్రాథమిక భావనలు				
వైశాల్యాల భావనలు త్రిభుజ వైశాల్యంలు కనుగొనడం				
త్రిభుజ వైశాల్యంనకు సంబంధించిన సమస్యల సాధన				

SCERT TELANGANA

5. విస్తృత అభ్యసనం :- విద్యార్థుల యొక్క అభ్యసనం పెంపొందించుట కొరకు నిజజీవిత సంబంధించిన ప్రశ్నలను కొన్నింటిని సాధింపచేయవలెను.

- ఒక ఇంటిస్థలం యొక్క నమూనాలో హద్దులు A (–5, 7), B (–4, –5), C (–1, –6) మరియు D (4, 5)లు అయితే, ఆ నమూనా ఇంటిస్థలం యొక్క వైశాల్యంను గణించండి.

6. HOTS

- $(a, 0)$, $(0, b)$ మరియు $(5, 5)$, ఇచ్చుట $(a \neq b \neq 0)$ లు ఒకే రేఖపై ఉన్నట్లయితే a మరియు b ల మధ్య సంబంధం. (   )

1) $\frac{1}{a} + \frac{1}{b} = 1$ 2) $\frac{1}{a} + \frac{1}{b} = 5$

3) $\frac{1}{a} + \frac{1}{b} = \frac{1}{5}$ 4) $\frac{1}{a} + \frac{1}{b} = \frac{-1}{5}$

ముగింపు :

అభ్యసన ఫలితాల సాధనకై తరగతి గదిలో నిర్వహించవలసిన కార్యక్రమాలు / వ్యూహాలు మొదలగు వాటి గూర్చి పూర్తి అవగాహనను పొంది పిల్లలు గణితాన్ని సమర్థవంతంగా నేర్చుకొని తాము నేర్చుకొన్న గణితాన్ని నిజజీవిత సందర్భాలలో సమర్థవంతంగా వినియోగించగలిగే జట్లుగా ప్రోత్సహిద్దాం. ఇంకా పిల్లలు విస్తృత అభ్యసనను తద్వారా ఉన్నతమైన ఆలోచనలను చేయగలుగుతూ, బహుళ విదమైన ఆలోచనలు నిర్ణయాలలో గణితాన్ని మరింత సమర్థవంతంగా వినియోగించుకునేటట్లుగా ప్రోత్సహిద్దాం.

(vii) ఒక యూనిట్ చదరం గల గ్రిడ్ పేపర్ / గ్రాఫ్ పేపర్ ఉపయోగించి, సంవృత పటాల వైశాల్యాలను అంచనావేయడం - Class VI

1. అభ్యసన ఫలితం (Learning outcome) :- ఒక యూనిట్ చదరం గల గ్రిడ్ పేపర్ / గ్రాఫ్ పేపర్ ఉపయోగించి, సంవృత పటాల వైశాల్యాలను అంచనావేయగలరు. (Find out approximate area of a closed shapes by using unit square grid / graph sheet.)

2. పూర్వ భావనలు (Prerequistics) :- వైశాల్యం భావన, దీర్ఘచతురస్రం, చతురస్రం, యూనిట్ చదరం, సంవృత పటం, వివృత పటం.

సంబంధిత భావనలు (Related concepts) :- సంవృతపటాల వైశాల్యం.

SCERT TELANGANA

3. బోధనాభ్యసన ప్రక్రియ (Pedagogical Process) :-

⋆ కృత్యం - 1

వివిధ రకాల ఆకులు / వస్తువుల, తలాల వైశాల్యాలను పోల్చడం.



దేని వైశాల్యం ఎక్కువ ?
(ఎలా చెప్పగలరు ?)



దేని వైశాల్యం ఎక్కువ ?
(ఎలా చెప్పగలరు ?)

⋆ కృత్యం - 2

వైశాల్యం భావన :

కావలసిన వస్తువులు : గ్రాఫ్ పేపర్, పెన్సిల్, స్కేలు

కృత్య విధానం : 1) గ్రాఫ్ పేపర్ పై వివిధ రకాల దీర్ఘచతురస్రాలను గీయించి, చదరపు యూనిట్‌లను లెక్కించడం ద్వారా వైశాల్యాన్ని లెక్కించడం.

2) అదే విధంగా గ్రాఫ్ పేపర్ పై వివిధ రకాల చతురస్రాలను గీయించి, అందులోని చదరపు యూనిటులను లెక్కించడం ద్వారా వైశాల్యాన్ని లెక్కించడం.

3) చతురస్ర, దీర్ఘచతురస్ర వైశాల్యాలను లెక్కించడం వాటి మధ్య సంబంధాలను గ్రహింపజేయడం.



గ్రాఫ్ పేపర్-1



గ్రాఫ్ పేపర్-2

పట్టిక : 1

పటం	అడ్డు వరుసలోని యూనిట్ చదరాల సంఖ్య	నిలువు వరుసలోని యూనిట్ చదరాల సంఖ్య	మొత్తం యూనిట్ చదరాల సంఖ్య
1.			
2.			
3.			
4.			
5.			

పట్టిక : 2

పటం	అడ్డు వరుసలోని యూనిట్ చదరాల సంఖ్య	నిలువు వరుసలోని యూనిట్ చదరాల సంఖ్య	మొత్తం యూనిట్ చదరాల సంఖ్య
1.			
2.			
3.			

చర్చించండి :

- పై పట్టిక-1 నుండి గ్రాఫ్ పేపర్-1లో ఏ ఆకారం ఎక్కువ ప్రదేశాన్ని ఆక్రమించింది. ఏ ఆకారం తక్కువ ప్రదేశాన్ని ఆక్రమించింది.
- పై పట్టిక-2 నుండి గ్రాఫ్ పేపర్-2లో ఏ ఆకారం ఎక్కువ ప్రదేశాన్ని ఆక్రమించింది? ఏ ఆకారం తక్కువ ప్రదేశాన్ని ఆక్రమించింది.
- పై పట్టిక 1,2 ల నుండి గ్రాఫ్ పేపర్ 1, 2 లలోని ఆకారాలలో ఏ ఆకారాలు సమాన ప్రదేశాన్ని ఆక్రమించాయి. ఏవి సమాన ప్రదేశాన్ని ఆక్రమించలేదు?

  పై చర్చ ఆధారంగా యూనిట్ చదరాలు లెక్కించడం ద్వారా ఆకారాల తలాలు ఆక్రమించే ప్రదేశాన్ని "వైశాల్యం" అంటారనే భావనను అవగాహన పరచాలి.

SCERT TELANGANA

☆ కృత్యం - 3

క్రమాకార ఆకారాల వైశాల్యాలను అంచనా వేయడం



పటం - 1



పటం - 2



పటం - 3

* పై మూడు పటాలలోని వివిధ ఆకారాలు ఆక్రమించిన ప్రదేశం ఆధారంగా వాటి వైశాల్యాన్ని అంచనవేయండి. ఏ ఆకారం వైశాల్యం ఎంతో యూనిట్ చదరాలను లెక్కించటం ద్వారా తెలుపమనండి.

☆ కృత్యం - 4 (Procedural Knowledge)

సమాంతర చతుర్భుజ వైశాల్యాన్ని అంచనా వేయడం.



వృత్తవైశాల్యాన్ని అంచనా వేయడం



గ్రాఫ్ పేపర్



గ్రాఫ్ పేపర్

* ప్రతి గ్రిడ్‌పేపర్‌లలోని వివిధ ఆకారాలు ఆక్రమించిన ప్రదేశం ఆధారంగా వాటి వైశాల్యాన్ని అంచననావేయండి. ఏ ఆకారం వైశాల్యం ఎంతో యూనిట్ చదరాలను లెక్కించడం ద్వారా తెలుపమనండి.

⋆ కృత్యం – 5

అక్రమాకార వస్తువుల ఉపరితల వైశాల్యాలను / సంవృత పటాల వైశాల్యాలను అంచనా వేయడం.

కావలసిన వస్తువులు : ఆకులు,



గ్రాఫ్ పేపర్



గ్రాఫ్ పేపర్

* పై గ్రిడ్‌లలోని ఆకారాలు ఆక్రమించిన ప్రదేశం ఆధారంగా వైశాల్యాన్ని అంచనా వేయండి. (యూనిట్ చదరాలను లెక్కించడం ద్వారా)

సూచన :

* మీ పరిసరాలలోని లభించే వివిధ వస్తువుల ఉపరితల వైశాల్యాలను Grid Paper / Graph Paper పై trace చేసి, వాటి వైశాల్యాలను గణించి పోల్చండి.

  (ఉదా॥ వివిధ రకాల ఆకులు, వస్తువుల ఉపరితలాలు మొదలగునవి)

* పై ఆకారాలు ఆక్రమించిన ప్రదేశాల వైశాల్యాన్ని తెలుసుకోడం కోసం యూనిట్ చదరాలను లెక్కించండి. ఇందుకు పూర్తి యూనిట్ చదరాన్ని, సగం కన్నా ఎక్కువ ఉన్న యూనిట్ చదరాలను 1 చదరపు యూనిట్ చదరాలుగా భావించి లెక్కించాలి. సగం కన్నా తక్కువ ఉన్న చదరాలను వదిలివేయమనాలి. ఇలా లెక్కించిన మొత్తం యూనిట్ చదరాల ఆధారంగా వైశాల్యంలను అంచనా వేయాలి.

SCERT TELANGANA

(viii) క్రమ ఘనాలు (ఘనం, దీర్ఘఘనం), క్రమ స్థూపాకార వస్తువుల ఉపరితల వైశాల్యాలు, ఘనపరిమాణములను కనుగొనగలరు -Class IX

1. **అభ్యసన ఫలితం (Learning outcome) :-** పిల్లలు క్రమ ఘనాలు (దీర్ఘఘనం), క్రమ స్థూపాకార వస్తువుల ఉపరితల వైశాల్యాలు మరియు వాటి ఘనపరిమాణములను కనుగొనగలరు.

2. **పూర్వ భావనలు (Prerequistics) :-** వైశాల్యం భావన, దీర్ఘచతురస్ర వైశాల్యం మరియు త్రిపరిమాణ ఆకృతుల పొడవు, వెడల్పు, ఎత్తులు గుర్తించడం, గణించడం.

   సంబంధిత భావనలు (Related concepts) :- దీర్ఘఘనం మరియు క్రమ వృత్తాకార స్థూపముల ఉపరితల వైశాల్యం, ప్రక్కతల వైశాల్యం మరియు ఘనపరిమాణం, వృత్తభూపరిధి, వృత్తవైశాల్యం.

3. **బోధనాభ్యసన ప్రక్రియ (Pedagogical Process) :-**

పూర్వభావనల కోసం అవగాహన కృత్యాలు :

⋆ కృత్యం - 1

కావలసిన వస్తువులు : దీర్ఘఘనం, సమఘనం, త్రిభుజాకార పట్టకం, పిరమిడ్, క్రమవృత్తాకార శంకువు, గోళము.

చర్చనీయాంశాలు :

1) ఇవ్వబడిన ఘనాకార వస్తువులలో దీర్ఘఘనం, సమఘనం మరియు స్థూపాకారాలను గుర్తించుట.
2) దీర్ఘఘనం, సమఘనం మరియు స్థూపాకారాలకు గల తలముల (faces) సంఖ్యను, వాటి ఆకారాలను గుర్తించుట.
3) దీర్ఘఘనంలో ఎదురెదురు తలాల మధ్యగల సంబంధాన్ని గుర్తించుట.
4) క్రమ వృత్తాకార స్థూపము భూమి, పై కప్పుల మధ్యగల సంబంధాన్ని గుర్తించుట.

⋆ కృత్యం - 2

కావలసిన వస్తువులు : గ్రాఫ్‌పేపరు, పెన్సిలు, స్కేలు

చర్చనీయాంశాలు :

1) గ్రాఫ్ పేపరు పై వివిధ రకాల దీర్ఘచతురస్రాలను, గీయించి వాటి ఆధారంగా దీర్ఘ చతురస్ర వైశాల్యానికి సూత్రాన్ని సాధారణీకరించడం.
2) గ్రాఫ్ పేపరుపై వివిధ రకాల చతురస్రాలను గీయించి వాటి ఆధారంగా చతురస్ర వైశాల్యానికి సూత్రాన్ని సాధారణీకరించడం.



గ్రాఫ్ పేపరు



గ్రాఫ్ పేపరు

- పై గ్రాఫు పేపరులోని దీర్ఘచతురస్రాలలో ఇమిడి ఉన్న ప్రమాణ చతురస్రాలు ఎన్ని?
- ఆ దీర్ఘచతురస్రం గ్రాఫుపేపరుపై ఎన్ని చతురస్రాల స్థలాన్ని ఆక్రమించింది?
- అడ్డువరుసలను మరియు నిలువు వరసలను లెక్కించి చూడండి.
- ఆ ఆకారంలోని మొత్తం చతురస్రాల సంఖ్యను పై అడ్డువరుసలు మరియు నిలువు వరసుల సంఖ్యకు సంబంధాన్ని ఆలోచించండి.

పట్టిక –1

దీర్ఘచతురస్ర వైశాల్యం సాధారణీకరించిన విధంగానే గ్రాఫుపేపరుపై గీసిన చతురస్రముల వైశాల్యంను సాధారణీకరించుటకు ఏమి చేయాలి?

క్ర.సం.	అడ్డ వరుస వెంబడి ఉన్న చదరాల సంఖ్య	నిలువు వరుస వెంబడి ఉన్న చదరాల సంఖ్య	మొత్తం యూనిట్ చదరాల సంఖ్య	అడ్డ వరుస, నిలువు వరుసలలో చదరాలకు మరియు మొత్తం యూనిట్ చదరాలకు మధ్య గల సంబంధం
1.				
2.				
3.				
4.				

దీర్ఘచతురస్ర వైశాల్యం = పొడవు × వెడల్పు.

పట్టిక -2

క్ర.సం.	అడ్డు వరుస వెంబడి ఉన్న చదరాల సంఖ్య	నిలువు వరుస వెంబడి ఉన్న చదరాల సంఖ్య	మొత్తం యూనిట్ చదరాల సంఖ్య	అడ్డు వరుస, నిలువు వరుసలలో చదరాలు మరియు మొత్తం యూనిట్ చదరాలు మధ్య గల సంబంధం
5.				
6.				
7.				

చతురస్ర వైశాల్యం = భుజం × భుజం

అభ్యాసం :- సమస్యాసాధన

సమస్య 1 : 8 సెం.మీ. పొడవు, 4 సెం.మీ. వెడల్పు గల దీర్ఘచతురస్ర వైశాల్యాన్ని కనుగొనుము.

సమస్య 2 : 10 సెం.మీ. భుజం గల చతురస్ర వైశాల్యన్ని కనుగొనుము.

సమస్య 3 : సమాన వైశాల్యములు గల దీర్ఘచతురస్ర, చతురస్రముల కొలతలను ఊహించండి.

దీర్ఘఘనం ఉపరితల వైశాల్యాన్ని కనుగొనుట.

⋆ కృత్యం - 3

కావలసిన వస్తువులు : దీర్ఘఘనాకార అట్టపెట్టెలు, గ్రాఫ్ పేపరు, కత్తెర.

చర్చనీయాంశాలు : 1) దీర్ఘఘనాకార అట్టపెట్టెను ఒక అంచు వెంట కత్తిరించి దానిని వల రూపంలోకి మార్చవలెను.

2) దీర్ఘఘనాకార వల రూపాన్ని పటంలో చూపినట్లు గ్రాఫ్ కాగితంపై అమర్చవలెను.



గ్రాఫ్ పేపరు

(భూమి చతురస్రాకారం గల దీర్ఘఘనం)



గ్రాఫ్ పేపరు

(భూమి దీర్ఘ చతురస్రాకారం గల దీర్ఘఘనం)

చర్చనీయాంశాలు :

- దీర్ఘఘనాకార అట్టపెట్టే త్రిమితీయాకార వస్తువు ద్విమితీయ ఆకారంగా ఎలా మార్చగలిగారో? చర్చింపజేయాలి.
- విద్యార్థులచేత వలరూపం ఆక్రమించిన దీర్ఘచతురస్రాలు / చతురస్రాలు ఏవి ఎన్ని ఉంటాయో చర్చింపజేసి, లెక్కించమనాలి.
- ఒక్కొక్క దీర్ఘచతురస్రం / చతురస్రం ఎన్ని చదరపు యూనిట్లు వైశాల్యాన్ని కలిగి ఉంటుందో లెక్కించి విలువలను రాయమనాలి. ఇలా అన్నిటి మొత్తం విలువ ఇవ్వబడిన దీర్ఘఘనం ఉపరితల వైశాల్యంగా అవగాహన చేసుకొనేలా పిల్లలను ప్రోత్సహించాలి.

⋆ కృత్యం - 4

కావలసిన వస్తువులు : వివిధ రకాల దీర్ఘఘనాకార అట్టపెట్టెలు, స్కేలు.

1) వివిధ రకాల దీర్ఘఘనాకార అట్టపెట్టెల పొడవు (l), వెడల్పు (b), ఎత్తు (h)ల కొలతలను కనుగొని, దీర్ఘఘనంలో ఎదురెదురు ముఖాల మధ్య సంబంధాన్ని గుర్తింపచేయడం.
2) ఇచ్చిన దీర్ఘఘన ఉపరితల వైశాల్యం కనుగొనడానికై ఏమేమి చేయాలో ఆలోచింపజేయడం.

దీర్ఘఘనం ఉపరితల వైశాల్యం :

= తలం 1 వైశాల్యం + తలం 2 వైశాలం + తలం 3 వైశాల్యం + తలం 4 వైశాల్యం + తలం 5 వైశాల్యం + తలం 6 వైశాల్యం

= $lb + bh + lb + bh + lh + lh$

దీర్ఘఘనం ఉపరితల వైశాల్యం = $2 (lb + bh + lh)$

దీర్ఘఘన ప్రక్కతల వైశాల్యం ఎలా కనుగొంటారు?

⋆ కృత్యం - 5

కావలసిన వస్తువులు : దీర్ఘఘనం.

1) దీర్ఘఘనంలో ప్రక్కతలాలను గుర్తింపచేయడం. వాటి వైశాల్యాలను లెక్కించడం.

2) దీర్ఘఘనం ప్రక్కతలాల వైశాల్యల మొత్తాన్ని దీర్ఘఘనం ప్రక్కతల వైశాల్యంగా సాధారణీకరించడం.

దీర్ఘఘనం ప్రక్కతల వైశాల్యం :

= ప్రక్కతలం = 1 వైశాల్యం + ప్రక్కతలం = 2 వైశాల్యం + ప్రక్కతలం = 3 వైశాల్యం + ప్రక్కతలం = 4 వైశాల్యం

= $lh + bh + lh + bh$

= $2\,lh + 2bh$

= $2h\,(l + b)$

ఇదే విధంగా సమఘనానికి ఉపరితల వైశాల్యం, ప్రక్కతల వైశాల్యాలకు సూత్రాలను రాబట్టవచ్చును.

అభ్యాసం :- సమస్యసాధన

సమస్య 4 : 12 సెం.మీ., 9 సెం.మీ., 4 సెం.మీ. కొలతలు గల దీర్ఘఘనం యొక్క ఉపరితల వైశాల్యం, ప్రక్కతల వైశాల్యాలను కనుగొనుము.

సమస్య 5 : దీర్ఘఘనం ప్రక్కతల వైశాల్యం 608 చ.సెం.మీ. దాని పొడవు 24 సెం.మీ., వెడల్పు 14 సెం.మీ. అయితే దీర్ఘఘనం ఎత్తు కనుగొని, పొడవు, వెడల్పు, ఎత్తుల నిష్పత్తిని కనుగొనుము.

SCERT TELANGANA

దీర్ఘఘనం ఘన పరిమాణాన్ని కనుగొనుట

⋆ కృత్యం - 6

కావలసిన వస్తువులు : ఒకే పొడవు, వెడల్పు గల దీర్ఘచతురస్రాకార దళసరి కాగితములు.

1) ఒకే పొడవు, వెడల్పు కల్గిన కాగితాలను పొడవు అంచుతో పొడవు అంచు, వెడల్పు అంచుతో, వెడల్పు అంచు ఏకీభవించునట్లు ఒకదాని పై మరొకటి పేర్చాలి. ఇలా కొన్ని కాగితాలను అమర్చినప్పుడు ఒక దీర్ఘఘనము ఏర్పడును అని పిల్లలు అవగాహన చేసుకునేలా ప్రోత్సహించడం.

ఘనపరిమాణం : భూ వైశాల్యం × ఎత్తు

దీర్ఘఘనం ఘన పరిమాణం : దీర్ఘఘన భూ వైశాల్యం × ఎత్తు

= పొడవు × వెడల్పు × ఎత్తు

= lbh

(ఇరువైపులా మూసి ఉన్న) క్రమ వృత్తాకార స్తూపం వక్రతల వైశాల్యం / సంపూర్ణతల వైశాల్యములను కనుగొనుట.

ఇవ్వబడిన క్రమవృత్తాకార స్థూపంలో

→ వక్రతల వైశాల్యాన్ని కల్గిఉండే ప్రాంతాన్ని గుర్తించడం.

→ సంపూర్ణతల వైశాల్యాన్ని కల్గిఉండే ప్రాంతాన్ని గుర్తించడం.

భూ వ్యాసార్థం "r", ఎత్తు "h" గా గల క్రమ వృత్తాకార స్థూపం వల రూపం.





→ క్రమ వృత్తాకార స్థూపం వక్రతల వైశాల్యం = దీర్ఘచతురస్ర వైశాల్యం.

→ క్రమ వృత్తాకార స్థూపం సంపూర్ణతల వైశాల్యం.

= స్థూపం వక్రతల వైశాల్యం + భూమి వైశాల్యం + పై కప్పు వైశాల్యం

క్రమవృత్తాకార స్థూపం వక్రతల వైశాల్యాన్ని కనుగొనుట.

☆ కృత్యం - 7

కావలసిన వస్తువులు : భూవ్యాసార్ధం "r" ఎత్తు h గా గల రెండు వైపుల తెరిచిన క్రమవృత్తాకార స్థూపం, కత్తెర.

1) క్రమ వృత్తాకార స్థూపాన్ని కత్తెరతో ఎత్తు భాగం వెంబడి కత్తిరించగా అది దీర్ఘచతురస్రాకారాన్ని కల్గి ఉంటుందని గమనింపజేయాలి.



భూ వ్యాసార్ధం "r" గా గల క్రమవృత్తాకార స్థూపం. భూ పరిధి $2\pi r$, భూ వైశాల్యం πr^2 అని గత తరగతులలో అధ్యయనం చేసినాము.

Procedural Knowledge :

క్రమ వృత్తాకార స్థూపం వక్రతల వైశాల్యం = దీర్ఘ చతురస్ర వైశాల్యం

(స్థూపాన్ని కత్తిరించగా ఏర్పడిన దీర్ఘచతురస్ర పటం ఆధారంగా)

= పొడవు × వెడల్పు

= స్థూపం భూ పరిధి × స్థూపం ఎత్తు

= $2\pi rh$

క్రమ వృత్తాకార స్థూపం సంపూర్ణతల వైశాల్యం

= స్థూపం వక్రతల వైశాల్యం + భూ వైశాల్యం + పై వృత్తతల వైశాల్యం

= స్థూపం వక్రతల వైశాల్యం + 2 భూ వైశాల్యం

= $2\pi rh + 2\pi r^2$

= $2\Pi r\ [h + r]$

అభ్యాసం:- సమస్య : 10.5 సెం.మీ. భూ వ్యాసార్థం, 8 సెం.మీ. ఎత్తు గల క్రమ వృత్తాకార స్థూపం ప్రక్కతల వైశాల్యాన్ని, సంపూర్ణతల వైశాల్యాన్ని కనుగొనుము.

SCERT TELANGANA

క్రమ వృత్తాకార స్థూపం ఘన పరిమాణం కనుగొనుట.

⋆ కృత్యం – 8

కావలసిన వస్తువులు : సమాన వృత్త పరిధి, వృత్త వైశాల్యం గల రూపాయి నాణెములు 50 లేదా క్యారం బోర్డు కాయిన్స్ 20.

1) సమాన వృత్త పరిధి, వృత్త వైశాల్యం గల రూపాయి నాణెములు 50 లేదా క్యారంబోర్డు కాయిన్స్ 20లను ఒక దానిపై మరొకటి ఉండునట్లు అమర్చగా క్రమ వృత్తాకార స్థూపం ఏర్పడును అని పిల్లలకు అవగాహన కల్పించాలి.

స్థూపం ఘనపరిమాణం = భూ వైశాల్యం × ఎత్తు

= $\pi r^2 h$

సమస్య : భూ వ్యాసార్థం 28 సెం.మీ., ఎత్తు 35 సెం.మీ. గల క్రమ వృత్తాకార స్థూపం వక్రతల వైశాల్యం, సంపూర్ణతల వైశాల్యం, ఘన పరిమాణములను కనుగొనుము.

కొనసాగింపు కృత్యాలు :

1. ఒక దీర్ఘఘనాకారపు దిమ్మెపై క్రమస్థూపాకారములోనున్న పైమూతగల్గిన నీటి ట్యాంకు నిర్మించబడినది. ఆ మొత్తం నిర్మాణానికి రంగువేయుటకు, ఒక చదరపు మీటరుకు ₹75 రూపాయిలు ఖర్చయిన మొత్తం నిర్మాణానికి రంగు వేయుటకు ఎంత ఖర్చు అగును?

   పై సమస్యసాధనను పిల్లలు ఎలా చేయగలరు? దీనికి వారు ఏమి భావనలు, అంశాలు ఆలోచించి సాధన పద్ధతిని ఎన్నుకుంటారు? ప్రక్రియను ఎలా కొనసాగిస్తారో చర్చింపజేయండి.

(ix) దత్తాంశాన్ని అవగాహన చేసుకొని, కమ్మీచిత్రాలు, 'పై' చిత్రాల రూపంలో ప్రదర్శిస్తారు - Class VII

1. **అభ్యసన ఫలితం :–** విద్యార్థులు దత్తాంశ సేకరణ వర్గీకరణ గురించి అవగాహన చేసుకొని, కమ్మీచిత్రాలు, 'పై' చిత్రాల ప్రదర్శన (వ్యాఖ్యానము) పై నైపుణ్యం సాధించగలరు.

2. **పూర్వభావనలు :–**

   ◆ **పూర్వ భావనలు :**

   ○ దత్తాంశము. ○ దత్తాంశ వర్గీకరణ. ○ దత్తాంశ విశ్లేషణ.

SCERT TELANGANA

- ○ గ్రాఫు పై నిరూపక అక్షాలు గుర్తించుట.
- ○ వృత్త కేంద్రము వద్ద గల కోణము.
- ○ వృత్తమును సెక్టారుగా విభజించడము.

◆ **సంబంధిత భావనలు :**

- ○ దత్తాంశాన్ని ప్రదర్శించుట.
- ○ కమ్మీ చిత్రాల ప్రదర్శన.
- ○ కమ్మీ చిత్రాల పై వ్యాఖ్యానము.
- ○ 'పై' చిత్రము ప్రదర్శన.
- ○ 'పై' చిత్రము పై వ్యాఖ్యానము.

3. బోధనాభ్యసన ప్రక్రియ :-

- ○ విద్యార్థులను బృందాలుగా విభజించడం.
- ○ విద్యార్థులకు చార్టులు, గ్రాఫు, పెన్సిల్, కలర్ స్కేచ్‌లు ఇవ్వాలి.
- ○ దత్తాంశాన్ని, చర్చించవలసిన అంశాన్ని నల్లబల్లపై రాయాలి.

దత్తాంశాన్ని కమ్మీచిత్రరూపంలో చూపుట

☆ కృత్యం - 1

– 7వ తరగతి విద్యార్థుల బరువులను కమ్మీ చిత్రరూపంలో చూపుము.

బరువు కి.గ్రా.	20-25	25-30	30-35	35-40	40-45	45-50
విద్యార్థుల సంఖ్య	2	2	14	10	4	1

చర్చించవలసిన అంశాలు :

1) అతి తక్కువ విద్యార్థులు గల (పౌనః పున్యము) తరగతి ఏది?
2) అత్యధిక విద్యార్థులు గల తరగతి ఏది?
3) అతి తక్కువ బరువుగల విద్యార్థులు ఎందరు?
4) అత్యధిక బరువుగల విద్యార్థులు ఎందరు?
5) 25 కి.గ్రా., 30 కి.గ్రా మధ్యగల విద్యార్థులు ఎందరు?

విద్యార్థుల బరువులను కమ్మీచిత్ర రూపంలో చూపుట :

- 2 సెం.మీ., 5 సెం.మీ., 14 సెం.మీ, 10 సెం.మీ., 4 సెం.మీ., 1 సెం.మీ. పొడవుగల రంగు కాగితపు ముక్కలు కత్తిరించి గ్రాఫుపై అతికించాలి.



⋆ **కృత్యం - 2**

దత్తాంశమును 'పై' చిత్ర రూపంలో ప్రదర్శించుట.

ఒక తరగతిలోని 30 మంది విద్యార్థుల గ్రేడులు పట్టికలో ఇవ్వబడ్డాయి. ఈ సమాచారం 'పై' చిత్రరూపంలో ప్రదర్శించండి.

గ్రేడు	A	B	C	D
విద్యార్థుల సంఖ్య	9	6	8	7

చర్చించవలసిన అంశాలు :

1) అత్యధిక విద్యార్థులు కలిగిన గ్రేడు ఏది?
2) అత్యల్ప విద్యార్థులు కలిగిన గ్రేడు ఏది?
3) పై సమాచారాన్ని వృత్తపటరూపంలో ఎలా సూచించవచ్చు? వృత్తంలో కేంద్రం వద్ద గల కోణం ఎంత ?
4) C గ్రేడు సెక్టారు కోణం ఎంత?
5) అత్యధిక సెక్టారు కోణం కలిగిన గ్రేడు ఏది?
6) సెక్టారు కోణం 84^0 కలిగిన గ్రేడు సాధించిన విద్యార్థుల సంఖ్య ఎంత?

ఒక విద్యార్థిని చూపు కోణం $\frac{360^0}{30} = 12^0$

గ్రేడు	విద్యార్థుల సంఖ్య	కోణము
A	9 $\xrightarrow{\times 12}$	108^0
B	6 $\xrightarrow{\times 12}$	72^0
C	8 $\xrightarrow{\times 12}$	96^0
D	7 $\xrightarrow{\times 12}$	84^0
	30	360^0



4. స్వీయ అంచనా

ప్రాతిపదిక	చాలా బాగా అర్థమైంది	బాగా అర్థమైంది	అర్థమైంది	కొంచెం అర్థం అయింది	అర్థము కాలేదు
కమ్మీ చిత్రాలు					
పై చిత్రాలు					

5. కొనసాగింపు కృత్యము :

1. క్రింది దత్తాంశమునకు కమ్మీచిత్రము గీయుము.

ఎత్తు సెం.మీ.	90	95	100	105	110
పిల్లల సంఖ్య	15	10	20	16	4

2. కింది దత్తాంశమునకు 'పై' చిత్రాన్ని గీయుము.

ఒక విద్యార్థికి వచ్చిన మార్కులు

విషయము	తెలుగు	హిందీ	ఇంగ్లీషు	గణితము	సైన్సు	సాంఘికశాస్త్రము
మార్కులు	74	78	64	80	57	67

(x) యూక్లిడ్ భాగాహార విశేషవిధిని ఉపయోగించి రెండు సంఖ్యల గ.సా.భా. కనుగొనడం ద్వారా దానిని గ్రిడ్‌పేపర్‌పై ప్రదర్శించడం మరియు నిత్యజీవిత సంఘటనలలో అనుసంధానం చేయడం Class X

1. అభ్యసన ఫలితం :-

1) యూక్లిడ్ భాగాహార విశేష విధిని ఉపయోగించి రెండు సంఖ్యల గ.సా.భాను కనుగొనుట.

2) గ.సా.భా. భావనను నిజజీవిత సంఘటనలతో అనుసంధానం చేస్తారు.

2. పూర్వభావనలు :-

1) కారణాంకాలు 2) భాగాహారం 3) భాగహార విశేషవిధి 4) గుణిజాలు

3. సంబంధిత భావనలు :-

1) రెండు సంఖ్యలు, వాటి గ.సా.భా నుండి క.సా.గు కనుగొనుట.

2) భాగాహార విశేషవిధినుపయోగించి, a, b లు రెండు ధనపూర్ణసంఖ్యలై, ప్రతీ 'a' ను, bq + r రూపంలో రాయుట. (b < a)

